Regd No. H. 45 / M. 3813

102 850


ఒక అణా

★ సర్దారు పటేలుగారి అరెస్టు ★

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ కార్తీక బ॥ ౬ (౧౭-౨-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౫౫



ఇంకను గ్రీకులవిజయము

ఇటలీయులకు గొప్పనష్టములు

ఇటలీగ్రీసుల యుద్ధములో మొదట గ్రీకుసేనలుపొందిన విజయబలమువల్లనే యింకను పైచేయికలిగియున్నవి. ఈ యుద్ధము ప్రారంభమై మూడవవారము పూర్తియైనది. కాని ఇటాలియా సేనలు యుపైరస్‌రంగమందుతప్ప మరెక్కడను ఇటాలియసేనలు గ్రీకుభూమిలో చేరగలుగలేదు. తక్కినయుద్ధరంగములలో గ్రీకుసేనలే అల్బేనియాలో ప్రవేశించి ఇటాలీయ సేనలు ముందుకు రాకుండపోరాడుచున్నవి. పిండస్‌రంగములో ఇటాలీయ సేనల చుట్టును గ్రీకుసేనలు బహుముఖముగ ముట్టడివేసి విపరీతముగా నష్టపరచనప్పటినుండి, ఆరంగమునుండి ఇటాలీయసేనలు పారిపోయియుండెను, అందువల్లఆప్పటినుండి ఆరంగమందుపోరాటమేలేదు. కొరిట్జాలో తీవ్రమైనపోరాటముజరుగుచున్నది. కొరిట్జాకొండలు రెండుమూడుతోటలలో గ్రీకు సేనలకు వశమగునంతటిదాపునకు గ్రీకుసేనలువచ్చినట్లు నవంబరు ౧౯ వ తేదినాటివార్తలు తెల్పుచున్నవి. కొరిట్జాను పోకుండనిల్పుకొనుటకై ఇటలీయసేనలు దానిచుట్టునుండు పర్వతదుర్గములు గ్రీకుసేనలవశమునుండి తిరిగిరాబట్టుకొను నుద్దేశ్యముతో పోరాడుచున్నవి. కాని గ్రీకుసేనలువాటిని వెనుకకు తరిమివేయుచున్నవి, కలామాస్‌నదికి దక్షిణమునకు ఉమంమునకు త్రోసుకొనిపోవుచున్న ఇటాలియా సేనలన్నియు నవంబరు ౧౯ వ తేదినాటికి అవతలి ఉత్తరమునకు తరిమివేయబడినవి. ఇది ఉభయ సేనలస్థానముల ఇప్పటిస్థితి.

నవంబరు ౧౫ వ తేది ఉదయం గ్రీకుసేనలు కొరిట్జాకు ఈశాన్యముననున్న ఇవాన్ పర్వతముపై దాడిచేసెడల అందుకొంతభాగమును స్వపరముకొనెను. ఈపర్వతము దిగివచ్చి కొరిట్జాపట్టణములో కాలుపెట్టి, అక్కడిఇటాలీయసేనలకు సామగ్రులు చేరకుండ బాధించవచ్చును. నవంబరు ౧౬ వ తేదిన కొరిట్జావద్దగ మరియొక కొండ గ్రీకులవశమయ్యెను. ఇదే తేదినాటికి గ్రీకుసేనలు పిండస్‌రంగములో గ్రీకుసరిహద్దుదాటి ఇటాలీయులిదివరలో పట్టుకొనియుండిన కొరిట్జాను వశపరచుకొని ఆక్కడినుండి అల్బేనియాలో ప్రవేశించినవి.

ఈపోరాటములలో ఇటాలీయసైనికులనేకులును, వారియుద్ధసామగ్రియు గ్రీకులకు అధికముగ వశమగుచున్నది. నవంబరు౧౫వతేదిన కొరిట్జాలో ౧౦పెద్దఫిరంగులు, వందలఇటాలీయ సైనికులు గ్రీకులకుపట్టుబడిరి, ౧౬వతేదినఇట్లే చాలమంది ఇటాలీయసైనికులు, చాల యుద్ధసామగ్రి చిక్కెను. యుద్ధారంభమునుండి నవంబరు ౧౬వ తేదినాటివరకు మొత్తముర౧౦౦మంది ఇటాలీయసైనికులను గ్రీకులు ఖైదీలనుగ పట్టుకొనిరి. ౧౫వ తేదినగంతుపాకులు, కెంటిటాంకు కుట్టు, ౧౫మార్టర్లు వశమయ్యెను.

విమానాల దాడులు

ఇటాలీయ సైనికప్రదేశాలపై గ్రీకువిమానదాడులును, బ్రిటిషువిమానదాడులును, గ్రీసుపైఇటాలీయవిమానదాడులును జరుగుచునే యున్నవి. సైనికనష్టము ఇటాలీయులకును, సామాన్య పౌరనష్టము గ్రీకులకును ఎక్కువగానున్నది. ఇంతవరకు ఈదాడులలో ౫౦ ఇటాలీయవిమానాలు నాశనమైనవి. గ్రీకుపౌరులు౨౦౦మంది మరణించిరి. నవంబరు౧౫వతేదిన ౨ గ్రీకువిమానాలు ౫ ఇటాలీయ విమానాలు నేలకూల్చబడెను. కొన్నిగ్రీకు సేనలు శత్రువుండు ప్రదేశములోనికి చొచ్చుకొనిపోయి శత్రువుయొక్క మందుసామగ్రిని స్వాధీనముచేసెను. కొరిట్జాకు కొద్దిమైళ్ళ ఉత్తరమున ఇటాలీయసైనికుల రవాణా మోటారుదళములపై బ్రిటిషువిమానాలు ౧౬వతేదిన బాంబులువేసి ధ్వంసపరచెను.

యుగోస్లావులకు ఇటాలీయులు వశమగుట

౧౫౦టాంకులతో ౫౦౦ఇటాలీయ యుగోస్లావులలోకిపోయి నవంబరు ౧౭వతేదిన అక్కడి అధికారులవశమైరి

ముసోలినిగారి ఉపన్యాసము

ముసోలినిగారు నవంబరు౧౮వతేదిన "రోం" నగరంలో ఫాసిస్టుపక్ష సభ్యులకు ఉపన్యసించుచు, ఫ్రాన్సులో జర్మను సైనికాధికారులకు చిక్కినకాగితములవల్ల గ్రీసు తన దేశములో బ్రిటిష్‌నౌకల కాశ్రయమిచ్చెదనని పోయిన మే నెలలో చెప్పియుండిరనియు, గ్రీకులప్రతిఘటనను ఓడించుటకు కావలసినంతబలము తమ సేనలకున్నదనియు, పిండూసురంగములో తమ సేనల డివిజనుఒకటి నష్టమైనదన్నమాట అసత్యమనియు, యుపైరస్‌రంగంలో మొదటి రోజులలో ౩౭౦మంది ఇటాలీయసైనికులు గాయపడిరనియు ౧౫మంది చనిపోయిరనియు, తమ సైనికులమరణములనుగూర్చి కనిపెట్టుకొనబడునదనియు చెప్పిరి.

యుగోస్లావియాలో ఫాసిస్టుపార్టీకి ప్రాతికూల్యము

యుగోస్లావియాలో ఫాసిస్టుపార్టీని శాసనసమ్మతమైన రాజకీయపక్షముగా ఆమోదించుటకై ఆదేశమందలి ఫాసిస్టులుపెట్టుకొన్న దరఖాస్తు యుగోస్లావు ప్రభుత్వమువారు త్రోసివేసినారు. ఆపార్టీ నాయకుడు అగు డిమిట్రీగోటిషు గారు తమ పట్టణందాటి బయటికిపోరాదని నిర్బంధించబడినారు

ఇండోచైనాలోగడబిడ

తాయిలాండు ప్రభుత్వమువారు ఇండోచైనా నుండి కోరినకోర్కెలను ఇండోచైనావారు తిరస్కరించినారు, తమసరిహద్దులలో చేర్చబడిన తాయిలాండు సేనల చర్యలనుప్రతిఘటించి ఆత్మరక్షణచేసికొనగలమని ఇండోచైనా గవర్నరుజనరల్ అగు అడ్మిరల్ డీకూ గారు ప్రకటించినారు.

ఆఫ్రికాలోయుద్ధము

ఆఫ్రికాలో ఇటలీవారి ప్రదేశాలపై బ్రిటిషు విమానాలు, దక్షిణాఫ్రికా రాజ్యవిమానాలును బ్రిటిషువారిప్రదేశాలపై ఇటాలీయవిమానాలును బాంబులనువేయుచు సైనికసంబంధమైనవాటిని పాడుచేయుచున్నవి. నవంబరు ౧౫ వ తేది బ్రిటిషువారు లిబియాలో బెంఘాజీలో ఇటాలీయుల ఓడలపైనను, మసావాలోని ఇటాలియరు నౌకలుండుకోటను, లెవెలో, అస్సాబ్, డెర్నాలున్న గుహోట్లను బాంబులువేసిరి. జిబూటీను బాంబులువేసిరి. జిబూటీనుండి అడిస్ అబాబాకుపోవు రైలుమార్గము, అస్మారాలో సైనికస్థానాలు మోటారులగ్యారేజీలు ఇటలీయతూర్పు ఆఫ్రికాలో పెట్రోలుఖజానాలు, ఆట్బారా లో రైలుస్టేషను ధ్వంసమయ్యెను. బ్రిటిషు యుద్ధనౌకలు ఇటాలీయ సోమాలిలాండు ప్రభుత్వస్థానముగు మొగడిషుపై ఫిరంగులను ప్రయోగించెను. ఇటాలీయులుకూడ ఆవాసలపై ఫిరంగులనుప్రయోగించిరి. ఇదేకాలములో ఈజిప్టులో ఆలెగ్జాండ్రియామీద ఇటాలీయవిమానాల దాడిచే కొంత ఆస్తి, ప్రాణనష్టముకలిగినది. ౧౬వ తేది ఇటాలీయ సోమాలిలాండులోని డాంటీ పెట్రోలుఖజానాలపైనను, విగనధ్వంసక శతఘ్నులపైనను బ్రిటిషువిమానాలు బాంబులువేసెను

బ్రిటను, జర్మనీల విమానాల దాడులు

బ్రిటిషువిమానాలు జర్మనీపై ప్రతిరోజూరాత్రివేళలకట్టుతీయుచునేయున్నవి. ఈనవంబరు౧౧వ తేదినుండి ౧౫వతేదివరకు వచ్చిన ఈదాడులవార్తలలోవిశేషమొకటియేమనగా మాలటోవుగారు జర్మనీలో బర్లినులోనుండినప్పుడు సరిగా ఆవేళకు బ్రిటిషువిమానాలు బర్లినుపై బాంబులువేసి మాలటోవుగారికి బ్రిటిషువిమానాల దాడులరుచిచూపినవి. నవంబరు ౧౪వతేది బర్లినుపై దాడిచాల తీవ్రమైనది.

జర్మను విమానాలు బ్రిటనుమీద ప్రతిరోజు దాడి తీయుచున్నవిగాని ౧౦వతేదినుండి ౧౫వతేదివరకు విశేషములేకుండెను. ౧౫వతేదిమరల తీవ్రమైన దాడులు ప్రారంభమైనవి. రాజుగారు రాణీగారులేనిసమయములో వారి బకింగుహాం ప్యాలసుపై జర్మను విమానాలు బాంబులువేసినవి ౧౫వ తేది ౧౫౦ జర్మనువిమానాలువచ్చెను. నాటితో బ్రిటిషు విమానాలు పోరాడితరిమివేసినవి

పండితనెహ్రూగారి శిక్ష

పార్లమెంటులో పెరల ప్రశ్నలు

బ్రిటిష్ పార్లమెంటు కామన్సు సభలో నవంబరు ౧౪ వ తేదిన, సభుర్వ ప్రతిఘటనోద్యమాలపై నర్యవసికొనుటలో బ్రిటిషుపద్ధతిని, కొమ్మినియమములపద్ధతిని స్వీకరించుట మంచిదిగాదా యనుప్రశ్న వేసినసమయంలో సోరెన్సను గారు పండితనెహ్రూగారిసంగతిని ప్రస్తావనచేసిరి,

ప్రభుత్వపక్షమున లార్డు క్రాన్బోర్న్ గారు డొమినియన్ ప్రభుత్వముల సముగవలెనుసూచనను త్రోసికేయగా, సోరెన్సను గారు ఆఫ్రికాసనములకు చెప్పిడేఅర్థముకూడ భారతదేశము చాలాభిన్నముగా నున్నదనుసంగతి లార్డుక్రాన్బోర్న్ గారికి తెలియునాయని అడిగిరి పండితనెహ్రూ గారివలెనే ఉపన్యసించియు వారు గొంగ్లకలవని కనుపొందకయున్నవారలసంగతిని ఇండియా ప్రభుత్వమువారివృషికి తేగలరాఅనియు అడిగిరి అందుకు క్రాన్బోర్న్ గారు తనకు భారతదేశవిషయాలతో సంబంధములేదనియు, డొమినియనుల ఆంతరంగికవిషయాలలో జోక్యముకల్పించుకొనుట అవివేకమనియుచెప్పిరి.

జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ, స్పెయిను రుమేనియాల సంభాషణలు

నవంబరు ౧౫౦తేదిన స్పెయినువిదేశాంగమంత్రిసూనేరి గారు జర్మనీకి బయలుదేరెను. మధ్యలో వారు స్పానిషు గోరింగు లవల్ గారితో సంభాషించిరి. ఫ్రాన్సులో హిట్లరు గారితో బెర్గిషాఫ్ఫెనులో సంభాషించిరి రిబ్బెన్ట్రాపుగారు సుహాయముతోని తర్వాత హిట్లరుగారు సియానో గారితో రిబ్బెన్ట్రాపుగారి సమక్షంలో సంభాషించిరి. సియానో గారు ౧౨వతేదినవే రోంలో బయలుదేరి ౧౭వతేదిన సాల్జుబర్గులో చేరిరి.

రుమేనియా ప్రధాని అంటొనెస్కూ గారు రుమేనియా రాయబారితో రోంలోనవంబరు ౧౫ తేదిన సంభాషించిరి ౧౭సాయంత్రంరోంనగరమునుండి వెళ్లిపోయిరి

ఇటలీ విదేశాంగమంత్రి...వారు లవల్ గారితో సంభాషణలు జరుపుచున్నారు, ఈసంభాషణలన్నియు జర్మనీయొక్క కార్యక్రమములో ఫ్రాన్సు స్పెయిను, రుమేనియా దేశములవారియొక్క ...సహకారము...

ఫ్రెంచివారి పారిసు పట్టణమునతమప్రభుత్వముండకపోవుటచేత వార్సెల్ పెటెయిను గారు ఒత్తిడి చేయుచున్నారు, దానికి ప్రతిగా జర్మనులు తమకు కార్యక్రమములో ఫ్రాన్సు నుండి సహకారము వలెనని కోరుచున్నారు. విదరములు ... ఫ్రాన్సులోని ... నిరోధించుట ... ఫ్రెంచి వ్యాపారనౌకలను ... ఉపయోగించుకొనవలెననియు జర్మనులు కోరుచున్నారు ... యుద్ధసామగ్రి ... బ్రిటిషువారు ... ఫ్రెంచి ... ఉపయోగించుకొను ... చున్నది

నిరాగ్రహం

నాగపూరు, నవంబరు ౧౬—

నవాబు అహమ్మదుగారు, నాగపూరు నగరము ముస్లిములీగుకు పాధ్యక్షుడు, నవాబు సిద్దీకు అలీగారి అరెస్టుఅయినప్పటినుండి అధ్యక్షులుగానున్నవారు, తానుసోమవారంరాత్రిగాం మహింపురము (నాగపూరు) సత్యాగ్రహం చేయుదునని తెలిపెను. స్వతంజిపురా మసీదుయొద్దంతమునందు పోలీసువారిచర్యనుగూర్చి విచారణ జరుపుటను ప్రభుత్వంవారు నిరాకరించినందున నగర ముస్లిములీగు తరఫున తాను యీసత్యాగ్రహం చేయుచున్నాననియు, అది చేరూపమునందుతో చెప్పజాలనుగాని హిందూసంఘంపైగాను స్థానికప్రభుత్వంపైగాని అశ్రద్ధనునిరసనం తెలుపుట నుద్దేశింపబడినదనియు తెలిపిరి.

అమెరికాలో విదేశ రాజ్యాలకుట్రలు

అమెరికాలో యంత్రాలచే ఆయుధనిర్మాణముసాగకుండచేసి బ్రిటనుకు అమెరికా నుండి సహాయము పోకుండ చేయుటకు జర్మనీ, ఇటలీ, జపాను రష్యా రాజ్యాలవారు అమెరికాలోని కొందరిద్వారా కుట్రలుచేయుచున్నట్లు అనుమానముతోచి అసంగిప సంపూర్ణముగ పరిశీలించుటకై అమెరికా ప్రభుత్వమువారు నియోగించినసంఘమువారు తమనివేదికను సమర్పించినారు. అమెరికా ప్రభుత్వమువారు అనివేదికను ప్రకటింపగలరు

భారతదేశానికి స్వాతంత్ర్యనిరాకరణ

భారతశాసనసభ ముస్లిమ్ లీగుయొక్క ఎగ్జిక్యూటివుసమావేశము నవంబరు ౧౫వ తేదిన క్రొత్తఢిల్లీలో సమావేశమైనప్పుడు యుద్ధకాలమునకావలసిన పన్నులను నవునకేర్పరాయుడు నష్టయినాళ్ళు సభ్యులుచాలావరకు వినుర్పించిరి.

అధ్యక్ష ... గారు ప్రభుత్వవిధానమును విమర్శించుచు, భారతదేశానికి శాంతికాలంలో స్వాతంత్ర్యమును నిరాకరించిరనియు, యుద్ధకాలంలో స్వాతంత్ర్యమునకుటకు తగదని చెప్పుచున్నారనియు ఆక్షేపించిరి. ఇట్లయినచో మరెప్పుడు స్వాతంత్ర్యమునకవలెనని, "భారతదేశానికి స్వాతంత్ర్యమిచ్చుటకు ఇంగ్లాండుజర్మనీతో పోరాడుచుండగా లేక భారతదేశం స్వాతంత్ర్యముపొందుటకు తానుజర్మనీతో పోరాడుచుండగా, రాండి దేశస్వాతంత్ర్యానికి ... ఆటంకము గాకున్నదా! తనఅభిప్రాయమేమి భారతదేశంస్వాతంత్ర్యముపొందుటకు బ్రిటిషు ప్రభుత్వంతోను ఇండియా ప్రభుత్వంతోను పోరాడవలెను. బ్రిటిషు ప్రధానమంత్రి యుద్ధోద్దేశములను గూర్చి చేసినప్రకటనలలోయూరోపులోని చిన్నదేశాలుకేగాని, భారతదేశముకేమియు లేదనెను.

గాంధిమహాత్ముడు

(రెండుభాగములు)

రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను అధోగతిపాలై బానిసలుగ జీవించుచు, అధర్మములపాలై, ఆత్మవిశ్వాసమును గోల్పోయి, స్వాయంశక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకై,

"ఎప్పుడెప్పుడధర్మము వృద్ధిజెందునో దానిని బోకార్చుటకై జనించుదు"నని శ్రీకృష్ణుడు వక్కాణించినటుల

మహాత్మా గాంధీ జన్మించెను. ... ప్రతివ్యక్తియు చదువదగిన అగ్నిశేయమైన గ్రంథము.

శ్రీ. శ్రీ. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అమూల్యమైన "ముందుమాట" గలదు. వెల ౨ అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల, ...

యుద్ధప్రతికూల ప్రచారపు అభియోగము

హైదరాబాదు రక్షణ నియమాలక్రింద మొదటిచర్య

ఖమ్మంలో పోలీసులు [illegible] మందియు వకీలును యుద్ధప్రతికూల ప్రచారముచేసిరను నేరముక్రింద అరెస్టుచేసియుండిరి గదా! వారిలో ౫మంది హైదరాబాదు రక్షణనియమాలలో 3౫వ నియమము క్రింద [illegible] చాలానుచేసిరి. ప్రభుత్వమువారు ఈఅభియోగ విచారణకై ప్రత్యేకముగ నియోగించిన మేజిస్ట్రేటుగారు ఖమ్మంలో విచారణసలుపనిశ్చయించిరి [illegible] అన్నాడు [illegible] తేదిన [illegible]మంది సాక్షులవాఙ్మూలములను గైకొనిరి, తక్కిన ఒక సాక్షివాఙ్మూలమును పోలీసు పక్షవాదమును నిందితులపక్షవాదమును హైదరాబాదులో వినుటకై [illegible] వ తేది నిర్ణయించిరి. నిందితులను జమానతుపై విముక్త చేయుటకై అర్జీచుకొన్న విజ్ఞప్తి [illegible] ఆదేశ [illegible] తేదినసే ఆలో [illegible] చెదమనిరి.

[illegible] వ తేదిన ఉదయం [illegible] గంటలకువిచారణ ఆరంభమైమిగిలిన సాక్షివాఙ్మూలము [illegible] డెను. తెల్పాతనిందితులు చూపించగా పోలీసులకు సగౌనియు [illegible] తెలుగువాఙ్మూలము కాని [illegible] కిష్టయ్యచె ఉర్దూలోతర్జుమాచేయింపబడినది. [illegible] సర్కారువకీలు నిందితులపై నేరము రుజువగుచున్నదిగనుక పర్ద [illegible](నిందితులపై మోపిన నేరములవివరమును)వినిపించవలెననియువాదించిరి. నిందితులపక్షమున వకీలుగ పనిచేయుచున్న శ్రీయుత [illegible] రావుగారు తమవాదమును సాగించుచుండగనే కోర్టుసమయముపూర్తియగుటచే, మేజిస్ట్రేటుగారు [illegible] తేదిన [illegible] వాదము నువినితీర్పుచెప్పెదమని నిర్ణయించిరి.

[illegible] తేదిన మేజిస్ట్రేటుగారు అస్వస్థులుగానుండుటవల్ల మరలవిచారణ [illegible] తేదికి మార్చబడినది.

చాలాన్ చేయబడినవారు

చాలాన్ ఈక్రిందివారిపై గలదు:-

౧. గోదెసివీరభద్రయ్య, (పెద్దకులమువారు)
౨. పిల్లి చెన్నకిష్టయ్య (తెలగ కులము)
౩. కొండపల్లి కిష్టయ్య (వస్త్రపనివృత్తి)
౪ బోడకము వీరయ్య
౫ రామినేని వెంకయ్య (వెలమ కులము)

చాలానులో సంగతులు

పైఅయిదుగురును "యువజనసంఘ"మనబడు సోషలిస్టుపార్టీ సభ్యులనియు, పోయిన [illegible] వ తేదిన జనులయుద్ధమునకై చందాలివ్వకుంటె, వీరలుయుద్ధమునకు సహాయమునకును, బ్రిటిష్ వారికిని వ్యతిరేకమైన ప్రచారమునారంభించిరని చాలానలో తెలుపబడినది. ఒకసీసపు పలకతో పోస్టరులను అచ్చుకొట్టి అందరును చూడ [illegible] లలోవీరలు తగిలించిరట. ఆపోస్టరులలో యుద్ధమునకు సహాయము చేయరాదనియు, బ్రిటిషుప్రభుత్వమును నాశనముచేయవలెననియు బోధించబడినట్లు సైనదేశ్యవనసంగతుల వరుసలో ౧, ౨ వనిందితులు జల్లచెర్లఅను గ్రామములోపోస్టరులను అంటించుచుండినప్పుడు పట్టుబడిరి. అప్పుడువారలు చెప్పుటవల్లనుకొన్ని పోస్టరులుబయటపడినవి ౩, ౪వ సంఖ్యలుగల నిందితులవల్ల పోస్టరులను అచ్చుకొట్టెపలక, ఇతరవస్తువులు బయటపడినవి. ౫వసంఖ్యనిందితునివలన బయటపడినకొన్ని వస్తువులవల్లనుబట్టిచూడగా, ఈతనికి ఈకుట్రలో తక్కినవనిందితులతో భాగమున్నట్లు స్పష్టమగుచున్నది. వీరలను హైద్రాబాదు రక్షణ నియమావళిలోని [illegible] వ నియమముప్రకారము అరెస్టు చేసి, ప్రభుత్వమువారిఆజ్ఞానుసారము పోలీసువారివశములో నుంచబడినదని చాలానులో తెలుపబడినది.

పోలీసుసాక్షులు చెప్పినవిశేషాలు

ఖమ్మంపోలీసు ముంతెజిం ఆయిన మిర్జా [illegible] గారు చాలానులో చెప్పబడినఅంశములనన్నిటిని తమసాక్ష్యములోచెప్పి నిందితులచర్యలవల్ల యుద్ధసహాయములో లోటు వచ్చినదనిరి నిందితులుఏర్పాటుచేసిన సంఘములో సోషలిస్టు [illegible] తీసుకొనబడి యున్నదనియు, ఆఫోటోయందుసోషలిస్టుపార్టీ గుర్తులగుకొడవలి, సుత్తె గలవనియు, జవహరలాలుగారి ఫోటోకూడానున్నదనియు ఈసాక్షిచెప్పెను. చెన్నకిష్టయ్య యిల్లు శోధించగా ఒక్క సోషలిస్టుసంఘసభ్యులచందాపట్టికలయొక్క రెండు ప్రతులు దొరికెను. ఇవిగాక కొన్ని పుస్తకములుకూడచిక్కెను. ఆపుస్తకములవివరములువాగ "[illegible] యాలకుసూచనలు" ౨ "గీతములయొక్క కాగితము(రెండుప్రతులు) ౩. నివరాజముయొక్క నోటుబుక్కు [ఒకప్రతి] ౪. [illegible]పత్రిక (కొడవలి సుత్తెచిహ్నముగలది) ౫ సోషలిస్టుసంఘమువారి రెండుసంతకములుగలఒక కాగితము (ఈ కాగితముమీదనే ౧, ౫వనిందితుల సంతకములు కలవు. మరియుసోషలిస్టుసంఘమువారిపట్టికయు చందాలనుగల నోటుబుక్కులోకలవి రెండుకో [illegible]. చందాలిచ్చువారి పేర్లలో రామినేని వెంకయ్య, పిల్లిచెన్న కిష్టయ్య, గోదెం వీరభద్రము, కొండపల్లికిష్టయ్య, బోడగము వీరన్నల పేర్లున్నవి కొండపల్లికిష్టయ్యయింటిలో ఒక [illegible] సీసముకరగబోసినది, ఒకతోలు [illegible] చిక్కినవి. నిందితులు మాపుటవల్ల ఖమ్మములో గుట్టలబజారులో ఒకపాడుపడిన బావినుండిసీసము [illegible] బయటపడినది, యుద్ధమునకు సహాయము [illegible] దని పోస్టరులలోఉన్నమాటలే ఈసీసపుపలకపై ఉన్నవి. శోధనలో దొరికిన వస్తువులలో మూడు చిన్న చెక్కలు, ఒకయినుపకట్టుగలవు ఆచెక్కలపైయినుపకట్టుపెట్టి రెగటిమున్ను [illegible], దానిలో [illegible] సీసముకరిగించి ఆ [illegible] రేఖలలో పోయుటచే, సీసముతట్టాపైఅక్షరములు ఏర్పడియున్నవి. ఇప్పుడు చదివిన [illegible] సాక్ష్యములో [illegible] స్వాతంత్ర్య సమరము, [illegible] అనువది ఆంధ్ర పత్రికలో గుర్తించబడియుండెచిక్కినవి. రామినేని వెంకయ్య యింటిలోవెదకగా చినిగిపోయిన కాగితము తునకలలో కొడవలి, సుత్తెగుర్తులు పోస్టరులలోఉన్నరీతిగనే ఉండెను రామినేనివెంకయ్యజూపించుటవల్ల ఫొటోగ్రాఫరు సీగమ్మదము [illegible] ఫొటో బయటపడినది ఆఫోటోలో పిల్లి చెన్నకిష్టయ్య, రామినేనివెంకయ్య, బోడగమువీరయ్య కలరని సాక్షిజూపెను. తక్కినయిద్దరు నిందితులు ఈఫొటోతర్వాతవారిసంఘములో చేరినట్లు సాక్షిచెప్పెను

[illegible] జవాబు [illegible] చెప్పుచు సాక్షి తనకు తెలుగు రాదు కాని తానాభాషమాట్లాడగలననిచెప్పెను, ఇంగ్లాండు ప్రభావమునకు సోషలిస్టు అగునోకాదో తనకు తెలియదనెను ఈసోషలిస్టువర్గమువారిఆశయముల అచ్చుపత్రములు లేవుగాని, వ్రాతిప్రతిమున్నదని సాక్షి చెప్పెను. కాని అపత్రములు న్యాయస్థానమునకు చూపలేదు మరి ఆఆశయములు ఏమని యున్నవని సాక్షినడుగగా, సాక్షి ఆఆశయములు క్రమముగా వ్రాయబడియుండలేదనియు, అయినను మొత్తముమీద ఆవ్రాతలవల్ల ప్రభుత్వవిధానములో [illegible] కల్పించుకొనుటయు హర్తాలుచేయించుటయు ఆశయమని తెలియుచున్నదనియు చెప్పెను "హ్యారిస్ కమ్యూను," "గాంధీజీవితము"అను పుస్తకములలో ఏమియున్నదనియు తానునిందితుడగు రామినేనివెంకయ్యచే [illegible] చదివించుకొనిపించినసెను అందులో గాంధీగారిజీవితము వ్రాయబడియున్నది కాని ప్రభుత్వమునకు విరుద్ధముగ నేమియులేదనెను. "స్వతంత్రభారత పోరాటము" లో కొన్ని భాగములు ప్రభుత్వమునకు విరుద్ధముగ నున్నవని తాను నిందితులచేతను, ఇతరులచేతను చదివివినిపించుకొని తెలిసికొంటినెనెను. అట్టిఆక్షేపణీయముపైన ప్రత్యేక భాగములను ఎత్తిచూపజాలననెను. ఆపుస్తకములో సంస్కృతశబ్దములురాగా యితరులనడిగి తెలిసికొంటినని సాక్షిచెప్పెను, కాని ఆక్షేపణీయములను ప్రత్యేకముగ చూపించజాలననెను నిందితులవకీలు "హ్యారిస్ కమ్యూను" అనుపుస్తకములో [illegible] వ పేజిలో [illegible] వినిపించగా, సాక్షి "ఫతేయెఖోయా" అని మాత్రము తర్జుమాచేసి, తక్కినది సంస్కృతమనిచెప్పెను. "కర్షక", "కార్మిక", "క్రామిక" అనునది కమ్యూనిస్టుపార్టీవారల ఒకశబ్దమనియు, "కమ్యూనిస్టు"అనగా ప్రభుత్వవిరుద్ధపక్షములుగల ఒకసంఘమనియు, "కమ్యూనలిజం" అని దేనినందురో తనకు తెలియదనియు చెప్పెను ప్రభుత్వవిరుద్ధ పద్ధతులున్నవని నిందితులవల్లను ఇతరులవల్లను తెలిసినదనియు సాక్షి చెప్పెను. [illegible] వనిందితులు జీతము తీసికొంచురనియు, ౫వనిందితునికి దుకాణమున్నదనియు, నౌకరిచేసికొనేవారలు ఒకసంఘమును ఏర్పరచుకొన్నట్లును, దానిని "కూలివారలసంఘము" అని అనుచుండగా తానువినినట్లును సాక్షి చెప్పెను [illegible] సంఘమున్నదోలేదో తనకు తెలియదనెను "సామ్రాజ్యము"అనగానేమనుమతు" "ప్రభుత్వము"అను శబ్దాము దగ్గరదగ్గర ఒకటేనని తానుతలచెదననియు సాక్షిచెప్పెను. ఒకప్రభుత్వము ఇతరదేశములవారిని బానిసలనుగాచేయువిధానమువల్ల ఏమిపర్యవసానమగునో తనకు తెలియదని సాక్షిచెప్పెను. తక్కిన [illegible] నిందితులను పైఅధికారులఆజ్ఞననుసరించి వరంగల్లు జైలుకు పంపుటకై జిల్లాఅధికారుల నుండి తమకు ఆజ్ఞవచ్చుటవల్ల, వారలను వరంగల్లుకు పంపవైనదని సాక్షిచెప్పెను

తల్లంపహాడు మొహరీరు రాధాకిషన్ సాక్షము

తల్లంపహాడు మొహరీరు రాధాకిషన్ సాక్ష్యమిచ్చుచు తనకు [illegible], ౨వ నిందితులు తెలుసునని యు, [illegible] జల్లచెర్లలో పోస్టరులనుఅంటించి తల్లంపహాడునకు రాగా పోలీసుపటేలువారలను రానాపలీసకొనివచ్చెననియు అప్పుడుతానుపోయి పోలీసుపటేలువారలను [illegible] చెప్పెను. తాను [illegible] పంచులతోపోయి గోదెం వీరభద్రము, పిల్లి చెన్నకిష్టయ్య తాటికట్టెలలో దాచిపెట్టిన ఒకలిఫాఫాలో [illegible] పోస్టరులు ఉండుటను పంచులకు చూపితినని సాక్షి చెప్పెను. ఆపోస్టరులలో యుద్ధమునకుధనమనుష్యసహాయము చేయకూడదనియు, బ్రిటిషింపీరియలిజమును నాశనముచేయవలెననియు బ్రిటిషు బహ్హారి [illegible] సహాయ్యముచేయకూడదనియు వ్రాయబడియుండెను ఈవ్రాత ప్రభుత్వవిరుద్ధము యు, హైదరాబాదు రక్షణనియమాలలో 33౪వ నియమము-అనిచెప్పి, మరలకాదుకాదని సవరించుకొని-33వ 3౭వ నియమముల ప్రకారము నేరమనియు సాక్షిచెప్పెను ౧౧ పోస్టరులు ఒక్కచోటదొరికెను. పోస్టరులలో మనుష్యసాహాయ్యము చేయకూడదనియున్నదనియు సాక్షిచెప్పెను.

తెలుగులో ఆపోస్టరులను చదివి వినిపించగా ద్విభాషిసగ్గు తర్జుమాచేసెను [౧] యుద్ధమునకైధనసాహాయ్యంచేయవద్దు, [౨] వీరలందరినినాశనముచేయవలెను [౩] మనబానిసతనము దూరముచేయవలెను, [౪] ఈజగడమునకు సాహాయ్యముచేయకూడదు—అని అతను తర్జుమాచేసెను.

[illegible] వ పేజి చూడుడు

బీదస్త్రీలకష్టములు

అరబ్బులబాధలకు తాళజాలరు

మహబూబునగరం, సెప్టెంబరు 13

కొందరుబీదస్త్రీలు ప్రతినిత్యము సీతాఫలపు పండ్లు అడివినుండి తీసుకొనివచ్చి గ్రామములో విక్రయించి జీవనముగడుపువారు వీరుపండ్లగంపలు నెత్తిపై పెట్టుకొని వీధికిరాగానే కొందరు అరబ్బుదుండిగీడులు వారిపండ్లగంపలను దింపించి పండ్లుతీసుకొని పయిసలుయివ్వక పొమ్మనిఅంటారు. కొందరు పయిసలిమ్మనిఅడుగగా వారిని కొట్టి దూషించి పండ్లగంపలనన్నిటిని నాశనంచేసి క్రిందపారవైచి వెళ్ళగొడుతారు. నేడే నాయొగుట మరియు యితరవీధుకొందరుఅరయొదుట నొకస్త్రీఘోరమైనబాధలపడెను. 18–9 అరబ్బులుకలిసి వీధియందు పోలీసువాండ్ల ఎదుటనే పైస్త్రీని పండ్లువూరికేయివ్వనని యన్నందున, ఆస్త్రీనిక్రిందపడవైచి పండ్లన్నియు నాశనంచేసి కొన్ని తీసుకొని పాదరక్షలచేకొట్టి దూషించి వెళ్లిపొమ్మనిరి. తర్వాత ఆస్త్రీ రావారువెళ్ళి జమేదారుగారితో మొరపెట్టుకొనగా యింటికివెళ్ళిపొమ్మనిచెప్పినాడట. యొవరైనా సహాయముచేసినవాండ్లను పైస్త్రీకిజరిగినస్థితినే అరబ్బులుచేయుదురు. ఈదినపువీండ్ల ఆగడములను విచారించేనాధుడొకడైనను లేకపోయిరి గదా, ఆశ్చర్యకరము.

ఇట్లు
లింగూరుచిన్నప్ప

శ్రీభారతనిలయ ఆంధ్రగ్రంథాలయము

(రాజంపేట)

(ఒ వి)

నిజామాబాదుజిల్లా కామారెడ్డితాలూకా లోని రాజంపేట గ్రామములో పై పేరుచే ఆంధ్రగ్రంథాలయము రక్తాక్షియనగా 1924లో గ్రామస్థులచే స్థాపింపబడి కొంతకాలమువరకు సరిగా జరిగి ఇచ్చటివైశ్యసంఘమువారు చందాలు ఇవ్వకపోవుటమువలన కార్యక్రమము నిలిచిపోయెను. తదుపరి బ్రహ్మశ్రీ లోకేగారి లక్ష్మణశర్మగారును ఆపునూరినివాసియగు శ్రీమాన్ అచ్చి నర్సింహాచార్యులుగారు పైగ్రంథాలయవిషయమై చాలవరకుపన్యసించి ఇక్కడిజనులను ప్రోత్సాహపరుప ప్రయత్నించిరి. కాని వారిప్రయత్నములు నిష్ఫలములయ్యెను. ప్రస్తుతముపైవక్తృపచే వైశ్యసంఘాదిగ్రామస్థులు చందాలుఇచ్చుటకు ఒప్పుకొనుటచే శ్రీవిక్రమనామసంవత్సర ఆశ్వయుజ బహుళసప్తమి బుధవారమునాడు శ్రీయుత నరసింహారావు పట్వారిగారి అధ్యక్షత క్రింద ఇట్టిగ్రంథాలయముయొక్క కార్యక్రమము తిరిగి ప్రారంభింపబడెను.

బ్రహ్మశ్రీ పొందూర్తి వెంకటేశం, శర్మగారు సహాయకార్యదర్శిగానుండుట కొప్పుకొని గ్రంథాలయాభివృద్ధికై చాలవరకు కృషిసలుపుచున్నారు.

ఆంధ్ర మహాసభాధ్యక్షుల వారి ఓరుగల్లు జిల్లా పర్యటన

28–10–40 ఖమ్మంమెట్టు ఉదయము (7)గంటలకు శ్రీయుత ఆధ్యక్షులవారు తమ సహచర్యులతో నరిరి. కారుపైన ఖమ్మం నుండి బయలుదేరి గోగినేపల్లి, న్యాలకొండపల్లి, గ్రామాదులకువెళ్లిరి, న్యాలకొండపల్లిలో రైతులకు, పౌరులకు, వారివారికష్టములనరసి ఆంధ్రమహాసభ ఆశయములను ఈసంస్థ హరిజనోద్ధరణకై చేయుచున్న కార్యములవివరములను తెలిపి హరిజనవాడకువెళ్ళి వారికి పరిశుభ్రత మద్యపానమువలన కలుగునష్టములుబోధించిరి తిరిగిఖమ్మం (1)గంటకు ప్రవేశించి (3)నుండి నిర్ణీతమైన కార్యక్రమప్రకారము స్థానిక గ్రంథాలయములు, పఠనాలయములు, ఆడపిల్లలపాఠశాలలను, కమ్మహాస్టలు, హరిజనపాఠశాలలను సందర్శించి ఆయాసంస్థల కార్యకర్తలతో, సభ్యులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించిరి. మరునాడు (30)వ తేదిన ఉదయము (7)గంటలకు కారులో బయలుదేరి వైరా, తల్లాడ, జానకీపురము, గ్రామాములకువెళ్లి ప్రాదేశికరైతుల ఇబ్బందులు పడుచున్న బాధలను విచారించుకొని సాయంత్రము మధిరకు (4)గంటలకు ప్రవేశించిరి. మధిరపౌరులు స్టేషనుపైన అధ్యక్షులవారికి, జిల్లామహాసభ కార్యకర్తలకు పుష్పమాలలతో సన్మానించి గ్రామమునకు తీసికొనివెళ్లిరి. పురపౌరులు, రైతులు వర్తకులు, గ్రంథాలయపక్షమున సన్మానపత్రములు అర్పించబడెను. వాటికన్నిటికి సమయోచితముగ సమాధానములిచ్చుచు ఆంధ్రమహాసభోద్దేశములు నిర్మాణ కార్యక్రమము వివరముగా తెలుపుచు దేశీయులు ఈ సభలోచేరి దీనికి బలముకలిగింపవలెనని కోరిరి. వర్తకసంఘమును, గ్రంథాలయమును, తాలూకా ఆంధ్రజనసంఘ కార్యాలయమును దర్శించి కార్యకర్తలతో ముచ్చటించిరి. మధిరసమీపమున నున్న రాయపట్నము గ్రామరైతులు ఏతెంచి, అధ్యక్షులను, వారిసహచర్యులనువిచ్చేసి త్రోవలుబాగలేనందువలన తాముపడుచున్న బాధలను కండ్లారచూచిన పల్లెటూరివారి బాధలు సరిగా అర్థమగునని కోరినందున ఆదేరోజుబండ్లలో ప్రయాణమై రాత్రి (7–30)గంటలకు రాయపట్నంచేరి అచట రైతులు, పురవాసులు వేచికొనియున్నందున వెంటనే వారికి యథోచితముగ ఆంధ్రమహాసభయుద్దేశములు, ఈసంస్థరైతులకు చేయుచున్న పనులవివరములు కార్యక్రమమును తెలుపుచు ఈ సంస్థలో జాతిమతభేదములు లేకుండ తెలంగాణావారందరుచేరి బలము కలుగజేయవలెనని ప్రబోధించి అచటనుండిబయలుదేరి తిరిగి మధిరకు రాత్రి (3)గంటలకుచేరి విశ్రాంతిగైకొనిరి.

1–11–40 వసలీనాడు అధ్యక్షులవారు తమ సహచర్యులతో ఉదయము 8గంటలకు రైలుబండిలోబయలుదేరి బెజవాడకు 9గంటలకు ప్రవేశించిరి. మరల పరిత్యాల క్రమాల యార్లింగుగారి జాగీరు)కు 1–30గంటలకుచేరుకొనిరి భోజనానంతరము గ్రామీణులు సమావేశమై అధ్యక్షుల వారికి వారి సహచర్యులకు, సన్మానపత్రము అర్పించుచు, తమకష్టములు, ఇబ్బందులు తెలిపికొనిరి వారికిసమాధానమిచ్చుచు జాగీ యిలాకావాసులకష్టములు ఖాల్సావారికన్న కొన్ని ఎక్కువగానున్నవనియు ఒకజాగీరుయిలాకా పాలనావిధానము ఇంకొకజాగీరుకు పోల్చదగినదిగ నుండి

కేమిడిచర్ల

మద్యపాననిరోధక సంస్కారీయ బహిరంగసభ

(స్వంత విలేఖరి) ...

ఈ సంవత్సరముయుక్త ముథిర తాలూకాకు చెందిన కేమిడిచర్లగ్రామములోని స్థానిక ... మంగళవారందినమున తెలుగుబజారులో రామమందిరము ముందు సాయంత్రము 5గంటలకు సుమారు (300) మంది ప్రేక్షకజనముతో శ్రీయుత, దేవరకొట్ల రాధాకృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతక్రింద సభప్రారంభమై ఆరుగంటలవేళకు ముగింపబడినది. ఈసభకు ప్రభుత్వంవారి... జనాబు పోలీసుఅమీన్ సాహెబు గిర్దావరు సాహెబుగారు వచ్చిరి.

దనియు జాగీరుయిలాకాప్రజలు శోచనీయమైన పరిపాలనశాసనముండిన ఈ విషయములన్నియు తొలగియుండెడివనియు తెలుపుచు కమాల్ యార్జంగుబహద్దరు గారు ఉదారబుద్ధిగలవారైనందున వారికష్టములు వారికి నివేదించుకొనిన వాటినితప్పక తొలగింతురనియు తెలుపుచు ఆంధ్రమహాసభ జాగీరుప్రజలకైకూడ పనిచేయుచున్న విషయమును వివరించి ఆంధ్రమహాసభలో సభ్యులుగా చేరవలెనని అధ్యక్షులవారును, శ్రీ పర్సారం రావుగారును, (జిల్లాఉపాధ్యక్షులు) తెలిపిరి 5గంటలకు బెజవాడకువెళ్లి సాయంత్రము రైలుబండిలోతిరిగి వాపసుఅయిరి. ఖాజీపేటస్టేషనులో రాత్రి11గంటలకు జిల్లాసంఘాధ్యక్షులగు మాదిరాజు వెంకటేశ్వరరావుగారును, దిగ బాను మకాంచేసుకొనిరి అధ్యక్షులవారు మరునాడు ఉదయము 7గంటలకు హైదరాబాదు ప్రవేశించిరి

రామచంద్రరావు
కార్యదర్శి.

కార్తీకపూజల వైభవము

దుండగీయుల అడ్డగింపు

(ఒకవిలేఖరి)

పాతపాలమూరు, సెప్టెంబరు 13

రెండుసంవత్సరముల క్రిందట యిక్కడ్టుల పరువు చెన్న ఈగ్రామకార్తీకపూజాదినముల సంవత్సరము యధాపూర్వకముగా జరుపుకొనుటకై ప్రభుత్వమువారిచే యనుమతి లభించెను కార్తీకశు. శనివారమునుండి ఆరంభమై ప్రధమకార్తీకము శ్రీమాన్ పండితహన్మంతరావు వకీల్ గారు జరిపిరి, అవాడు ఆంజనేయమందిరమంతయు పచ్చనితోరణములచే, బంతిపుష్పములచే దీపారాధనలచే ప్రకాశించుచుండెను. రాత్రి 7గంటల సమయమున శ్రీమాన్ రావుగారిగృహము నుండి బ్యాండువాయిద్యముతో బంధుమిత్రులు మరియు ఆంజనేయభక్తసమాజసమూహయుక్తంగా మందిరమునకు వెళ్లుచుండిరి మందిరసమీపమున 25–30 గురు.....దుండగీయులు రోడ్డుపై ... గా అస్త్రములతో యుండిరి వారియెత్తు చెప్పుచు ... యసమయమున వారిని ... ఆపోహాయ ... కార్యభ... ఒక వైపుకొద్దిత్రోవలో ఒకరొకరు వెళ్లిపోవలసివచ్చెను...... ....

(మిగతభాగం వెయుపిలుతేము ఆంధ్రమహాసభ వారిద్వారా యీవిషయంలో వ్యవహారించేయించండి).

(గో-వ)

గోలకొండపత్రిక

విక్రమనామసంవత్సర కార్తీక బ॥ ౯

గురువారము

ఖాసీం ప్రాచీనసంగ్రహాలు.

హాకీం ఖాసీం అనేవారు నగరంలో పత్తర్‌ఘట్టివద్ద నుండేవారు. వారు సౌమ్యస్వభావులుగా కనబడుచుండిరి. వారి వద్ద ఉండే ప్రాచీన వస్తునముదాయ సంగ్రహాన్ని (Collections) మేము న్నూ ఒకటి రెండుమారులు చూచినాము కొన్ని విచిత్రమైన భారీఎముకలుండెను. అవేమిటివయ్యా అంటే; అవి రాక్షసుల యెముకలు అనేవారు. కొన్ని రాళ్లుండెను. అవేటివయ్యా అంటే అవి అపురూపపు శిలలు అనేవారు. కొన్ని తాళపత్రగ్రంథాలుండెను. వాటిని తెరచిచూడనిచ్చేవారుకారు. అందు తెనుగులిపివే విశేషముగా నుండినట్లు మాకుజ్ఞాపకం. అందేమున్నదంటే అంటే అందు ఆకాశయానము, అదృశ్యకరణ తంత్రాలు, రాళ్లు బంగారు ఉండలుగా కనిపెట్టేవిద్య, ఒకటా, రెండా, ఇట్టివి కావలసినన్ని ఉన్నవని చెప్పేవారు. అయితే వారావిద్యను నేర్చినట్లు కానరాదు. వారెప్పుడున్నూ అదృశ్యంకాలేదు. వారు బంగారు గనులను కనిపెట్టలేదు. వారి విశ్వాసం మాత్రం గట్టిదే అని మాత్రం చెప్పవచ్చును. కొన్ని లిఖితగ్రంథాలుండెను. అవిఫార్సీ, అరబీగ్రంథాలు అందుకొన్ని మంచి పార్సీఖలం చిత్రాలుండెను.

ఇవన్నీ ఏమిచేయనున్నారు అని వారిని అడిగితే మన ప్రభుత్వంవారు కొంటేయిస్తాను. జర్మనువారు వీటిని లక్షలకు కొంటామని అడిగితే ఇయ్యక పోతిని అనేవారు. అదంతసత్యము గానరాలేదు. కాని వారు మాత్రం అమాటల అనేవారు. వారు కొంతకాలము క్రిందట చనిపోయిరని తెలిసెను. వారున్నకాలంలో బ్రిటిషిండియానుండి వచ్చేవారున్నూ చాలామంది వారిగ్రంథాలయాన్ని, వస్తుసంచయాన్ని వచ్చిచూచిపోతూవుండిరి.

ఇది యిట్లుండ కొన్నిదినాల క్రిందట, "హాకీంకుల్ [illegible]" పత్రికలో ఒక చిన్న సంపాదకీయ వ్యాఖ్యబయలుదేరెను. దానిని మేము అప్పుడే మాపత్రికలో ప్రకటించియుంటిమి. ఏ యితర వార్తకాని తర్వాత తెలుపడలేదు. ఆ సంపాదకీయములో ప్రభుత్వమువారు హాకీం ఖాసీంగారి గ్రంథాలయాన్ని కొన్నారనిన్నీ ఆగ్రంథాలని సంచయాన్ని పురాతత్త్వశాఖవారికిని, [illegible] వారికిని, చిత్రశాల (మ్యూజియం)కున్ను [illegible]

అయితే ప్రభుత్వము వారెంచిన [illegible] పమిష్న ప్రకటన [illegible] ముఖ్యమైన [illegible]దా! ప్రభుత్వంచేసిన [illegible] ప్రభుత్వం వారు వాటిని కొనేదానికిముందు వాటిని [illegible] చేసినారా? అగుకో తెనుగు సంస్కృత తాళపత్ర గ్రంథాలను ఎవ్వరిచే పరీక్షింపజేసినారు? అవి మంచి ప్రతిలోనున్నవా? వాటిలో పనికివచ్చు విషయాలున్నవా? అట్టి నివేదికను మొదలు తెప్పించుకొన్నారా? తప్పకుండా తెప్పించుకొనియే యుందురు.

అట్టిన ప్రజలకీ శుభవార్తను ప్రభుత్వమువారు తెలిపితే అందరును ఆనందింతురు. ఈ ప్రాచీన వస్తునముదాయాన్ని ఎంతకు కొన్నారు? అది ప్రధానవిషయం. తర్వాత అందేమి వస్తువులున్నవి? వాటి పట్టికను ప్రకటింపవలెను. ముఖ్యముగా తాళపత్ర గ్రంథాలపట్టీని ఫార్సీ, అరబీ, ఖలీమ్గ్రంథాలపట్టీని ప్రకటింపవలెను. ఆగ్రంథాల పేరులు, అవిముద్రితములా? ఏకాలమునాటివి? గ్రంథకర్తలెవరు, అందేమి వ్రాసినారు, ఏవిషయాన్ని గురించి చర్చించినారు; అట్టి గ్రంథములు సమగ్రమా, అసమగ్రమా ఈసంగతులమవివరములుగా ప్రకటింపవలెను.

కొందరప్పుడే మాకు జాబులు వ్రాయుచున్నారు;

"అయ్యా, ఆతాళపత్ర గ్రంథాలెచ్చటనుంచినారు? అందేముకలదు. వాటిని మమ్ము చూడనిత్తురా? మాకవసరమగు విషయాలు వాటిలోనుండి ఎత్తివ్రాసుకొనుటకు అనుజ్ఞనిత్తురా" అను ప్రశ్నముల మాపై వేయుచున్నారు. వీటికి మేము సమాధాన మొసగలేకుంటివారము. అందుచేత నిందుమూలముగా ప్రభుత్వమువారికి మనవి చేసుకొనుచున్నాము. వెంటనే ప్రభుత్వము పై వివరణములు తెలుపుచు నొక ప్రకటన కావింతురని ప్రార్థన.

ఖమ్మం కర్మం

ఖమ్మంలో కొన్ని ఇతరప్రాంతాలవలె ఆంధ్రబాలికల విద్యావ్యవస్థలో ఇబ్బంది యేర్పడింది. బాలికలు బాలురవలె పరభాషలో విద్యాభ్యాసము చేయుటకు వీలులేదు. ఇదివరలో ప్రభుత్వమువారు తెలుగుబాలికలకొక పాఠశాలను స్థాపించి నడిపించుచుండిరట. "మొహితె షిహాంసాహెబ్" గారు ఇటీవల ఖమ్మం వెళ్ళినారు. బడిచూచినారు.పోయినారు. బడిబందుచేయుటకు శ్రీముఖంపంపినారు. ఆంధ్రపాఠశాల అంధపాఠశాలఅయిపోయింది. ఇష్టముంటే మీ పిల్లలు ఉర్దూ బడిలో ఉర్దూచదువుకోవలెనన్నారట' జనసంఖ్యలో ఆంధ్రులెక్కువ. ఉర్దూచదువువారు తక్కువ. కాని యా "సాహెబ్" గారికి [illegible] తెలకుండు [illegible]. ఈ "[illegible]" [illegible] [illegible] ప్రియమైనా ముగా ఇచ్చినారా? తెలియదు. అదేగ్రామస్థుల నమ్మలకో [illegible] పాఠశాలనమవలెను. అదేగ్రామస్థుల చందాలతో తెనుగుపాఠశాల నడుపుకోవలెను. ఇకవిద్యావ్యాప్తియెట్లగును? ప్రభుత్వమువారు వెంటనే ఈ ఘోరమైన అన్యాయాన్ని తొలిగింపవలెను.

మూడు నగరాలలో మోసము చేసిన మనుషులు

మద్రాసు నగర వివరాలు

కొత్తక [illegible] గురువారమునాటి ఈపత్రిక సంచికలో "మూడునగరాలలో మోసముచేసిన మనుషు"లనుగూర్చి కొన్నివివరాలను, దానితరువాతి సంచికలో మరికొన్ని వివరాలను ప్రకటించినియుంటిమి. ఇప్పుడు ఈ దొంగలనుగూర్చి మదరాసునగరములో తెలిసినఅంశాలను హిందూపత్రిక ప్రకటించింది

అసలు ఈమోసమును మొదట మదరాసుపోలీసులే కనిపెట్టిరట, దానిపైవిచారణచేయుటలో హైదరాబాదు పోలీసు యిన్స్పెక్టరగు ఫజల్ రసూల్ ఖాన్ గారు కలిసికొనిరట. పోయిన ఆగస్టుమాసంమధ్యలో మదరాసు పోలీసులకు కొంతసమాచారము తెలిసి, వారు ఒకయూరపియనుహోటలులో వర్జాగాకాలముగడుపుచు, డిన పదిమందిపై జాగ్రత్తగా కన్నుపెట్టియుండిరట [illegible] పదిమంది మదరాసులో [illegible] తేదినుండి అక్టోబరు తేదివరకు ఉండిరి. అందులో ఒకరిని [illegible] గా బాదు నవాబు అనియు, ఒకరిని బేగంసాహెబాయనియు, తక్కినవారిని అయినవారి నౌకరులనియు చెప్పుకొండిరట వీరలుఅప్పుగాఒకగొప్పబంగళా మాంగాడుకొనియుండిరి. తర్వాతదానివెలఇచ్చివేసిరిరెండి, అప్పుడుఅపదిమ ది బేగంసాహెబాగారివని చెప్పుచుకొన్నినగలను ఇంద్రచంద్ అనునతనివద్దగిర్వీపెట్టి రూ. ౧౪౦౦౦లను అప్పుతీసికొన్నట్లు పోలీసువారికి అలియవచ్చెను. అప్పుడు హైదరాబాదులో విచారించగా ఇటువంటి నవాబులేడని తెలిసెను. నగలున్నవన్నట్టి సీలుచేసిన పెట్టెను యున్న కెత్తిశోధించగా, దానిలోనగలుగాక ఏవోగాజుపుముక్కలు నాలుగున్న ట్లుకనిపించెను. అప్పుడు ఇంద్రచంద్ గారుఫిర్యాదుచేయగా పెట్టెను సాక్షులముందు తెరచిచూడగా నాలుగు సీసపుముద్దలుకనిపించెను

ఇందర్ గారికి మొదటనిజమైన నగలపెట్టెనే చూపిరిగాని, దానినివారు చేరికయక పరాచాటువనుండే బేగంసాహెబా పరీక్షకనిచెప్పి పర్దాచాటుకుపంపించినతర్వాత ఆటువంటిదేయగు మరియొక పెట్టెయివ్వబడినట్లు పోలీసులకు తెలిసెను. మరియిద్దరివద్ద ఈదొంగలిట్లే డబ్బుసంపాదించబోయిరికొని, వారలునగలనుపెట్టెలోపెట్టక, విడిగాయివ్వమనికోరుటచే దొంగల ఆటలుసాగలేదు.

హైదరాబాదులో మోసము

హైదరాబాదులో విచారణలు సాగించుచుండినపుడు అక్కడ మరొకమోసముజరిగెను. దొంగలలోనొకడు హబీబ్ ఈసా అను అరబ్బు వడ్డీవ్యాపారస్థునివద్దకు నగలగిర్వీపై అప్పీయమని పోయెను. ఆసొమ్ములను చూడ అరబ్బునకుఅవి ఇదివరకొకసారి తానుదీనికొనిఅప్పిచ్చియుండినట్టివనిస్పష్టమాయెను. అరబ్బు సొమ్ములను అట్టిపెట్టుకొనవలెనని [illegible]. ఆ సొమ్ములను [illegible] స్త్రీకిఇవ్వవలెనని ఒక్కొక్కటిగా పరదాచాటుకుపంపసాగెను. ఇట్లుఒకటిరెండునగలను పంపిమరియొకటి [illegible] ఇచ్చి పట్టిపాదుపరదాచాటునసొమ్ములనుదగుకొనుచున్న హస్తము పురుషునిదనికనుగొని అరబ్బువాడుఅతని [illegible] స్త్రీతోపాటుదించెను. ఇట్లు [illegible] వన్నూ [illegible] పోలీసులతో ఫిర్యాదుచేసెను- అప్పుడుపోలీసులువచ్చి ఆసొమ్ములనుచూచి అవిమద్రాసులోని కేసులోసొమ్ములతో సరిపోవుచున్నవనికనుగొనిరి. టెలిగ్రాపుద్వారా ఈసమాచారము తెలిసికొని సబిన్స్పెక్టరు [illegible] గారు [illegible] సాక్షులను వెంటపెట్టుకొనిపోయిరి. మన్సూర్ ఖాదిరిని అరెస్టుచేసిరి అతడు [illegible] పోయిన [illegible] నగలను పోలీసులువశపరచుకొనిరి.

తర్వాతమరికొన్ని అరెస్టులుచేయబడినవి, మదరాసువచ్చిన ౧౦ మందేగాక భారతదేశంలోని ఇతరచోట్లకూడ ఈజట్టుకుచేరినవారలు మోసాలుసాగించుచున్నారని పోలీసులనుచున్నారు. బొంబాయి, సికిందరాబాదు, హైదరాబాదు, కర్నూలు, బెంగళూరు, మదరాసులలో ఇట్టి [illegible]

[illegible] వారికి తెలిసెను. [illegible] ఇంకనుఅరెస్టు చేయుటవలెను. [illegible] సుభాదిని, సర్ మహమ్మద్, రామోదరరెడ్డి అనువారలున్నారు.

పోలీసులవారికోసలు ఇంకనుసాగుచున్న విచారణానంతరము త్వరలో ప్రారంభింపబడును.

ఖమ్మంమెట్టు

ఆంధ్రబాలికా పాఠశాల

(స్వంవి) ౧౫-౧౧-౪౦

ఈపురముతో లోకము ప్రవేశ తెలంగాణమనపేరుతో [illegible] సర్కారువారు వారు పురమాయుండిరికాని దానికి గ్రహణముపట్టె దాదాపుగా రెండు నెలలు గడచినది [illegible] హితేనిమాముసాహెబ గారు [illegible] తనిఖీలు చేసుకొని తమస్వస్థలమునకు వెళ్ళి పురవాసులకు నూతనకనే వేరేవేరేబళ్ళు యుండదగునవనియు హైస్కూలువిధముగా ఒక బేబడిగా నడుపవలయునని ము అదినిర్వాహ ఉర్దూబడిలో చేర్పవలయుననియు హుకుంపంపిరి. ఆతులనే బళ్ళన్నియు ఒకటిగా చేసిరి కాని పురవాసులు అందరుకలసి వృద్ధి అదాలగునడవడి, మాతృభాష చేరపనులు మొదలగు విద్యయే అవశ్యమని తలంచియు సాంప్రదాయముచాలా ముఖ్యమనియు తలంచి పాఠశాల నిర్వాహ తెలంగ అవసరమనితలంచియు, సాంప్రదాయముచాలా ముఖ్యమనియు, తలంచిపాఠశాల స్వాహ తెలంగిత వుసరమని తీర్మానించుకొని సర్కారువారికి ౧౫ దినములఅవకాశములో పాఠశాలల అధికారి గారికి విజ్ఞప్తి చేసుకొనగా ప్రత్యుత్తరము రేమియు రాకపోవుటవలన ౫-౧-౫౦ విక్రమ విజయదశమిరోజున ఈపురముయొక్క కమాన్ బజారులో శ్రీయుత సర్వదేవభట్ల నర్సయ్యగారి కుమారుడు రామకృష్ణయ్యవకీలు గారు ఒక సంవత్సరమువరకు ఉచితముగా తమగృహము ఇచ్చినదవకాశమునుపొందినను కగపేసిరి అప్పుడు తాత్కాలికముగా మహాసభ సమావేశము చేసి పాఠశాలస్థాపితముచేసిరి తిరిగి ప్రప్రథమములు కలసిదీపావళివిధిగా బయలుదేరి విరాళము అందరు ౧౧-౧-౫౦ పందాలసాపకముగా [illegible] వాగ్దానములు చేసి లభించినవి. ఈతీరుగా మొత్తము పాఠశాలనూతనము ౯౩౪ ఈతేదీవరకు ఏర్పడినవి. మరియు శ్రీబొమ్మిడిగురులింగంపాఠశాలకు అవసరమగుపుస్తకాలు వస్తువులు ఇమ్మటకు వాగ్దానమొసగి యిచ్చుచుండిరి, ౧౫-౧-౫౦ ఆంధ్రనాయకులు రాష్ట్రపతి జిల్లాధిపతి, మరియు [illegible] రావుగారు మొదలగుప్రముఖులు పాఠశాలసందర్శనచేసి హైదరాబాదుతరువాత [illegible] ఈపాఠశాలకే తలంపబడుననియు సభక్తిప్రమాణములిచ్చిరి, ప్రస్తుతము పాఠశాలయందు ఇద్దరుపంతులమ్మలు వేతనములతోను, ఉచితముగా శ్రీ గుర్రాలరామయ్యగారు విద్యను నేర్పి పిల్లలకు బోధించుతూయుండిరి, ౧౧-౨-౫౦తేదీన ఒకమహాసభజరిగెను దానియందు క్రిందఉదహరించబడినవారు కార్యకర్తముగా యెన్నిక యొనరబడిరి పురవాసులు చాలామంది ఈపాఠశాలయందు అభిమానపూర్వకముగా విరాళములు చందాలుఇచ్చి సహాయమిచ్చినందుకు వారలకు పాఠశాలబాలికలు వందనములుసమర్పించుతూయున్నారు.

శ్రీయుత వేముగంటి రామకృష్ణరావుగారు అధ్యక్షుడు, సర్వదేవభట్ల రామకృష్ణయ్య ఉపాధ్యక్షుడు, కల్వల వెంకటరామారాం కార్యదర్శి, రాయప్రోలులింగయ్య కోశాధ్యక్షుడు, డాక్టర సీతారామరావుగారు గుడుగుట్లలింగయ్యగారు, పూర్ణానందంగారు, గుర్రాలరామయ్యగారు శ్రీబొమ్మిడిగురులింగం గారు, సర్వదేవభట్ల కృష్ణయ్యగారు, కన్యాలాల్ గారు, దాచేపల్లిజెజయ్యగారు పీరు కార్యనిర్వాహకసభ్యులుగను ఏర్పడినారు, ఈ పురవాసులలో పాఠశాలకు [illegible] బాలప్రశంసనీయము, అందులో ఎక్కువఅభిమానము [illegible] వారలకు బాలికలువందనీయులు.

౧ దాచేపల్లిజెజయ్య గారు, సాంబయ్య గారు పుల్లాఖండ శ్రీరాములు గారు, శ్రీ. కోటయ్యగారు చాలాసహాయము చేసిరి.

ముఖ్యముగా శ్రమపడినవారలు, శ్రీ వేముగంటి రామకృష్ణరావుగారు, శ్రీ డాక్టరుసీతారాం రావుగారును, శ్రీకల్వల వెంకటరామారాంగారును పాఠశాల మూలధనము ప్రోగుచేసినవారలుఅయిరి.

లోకల్ఫండుకమిటీ

ఈమధ్యనలోకల్ ఫండు కమిటీజరిగియుండెను ఒకవిషయచర్చలో ఒక సభ్యునిని మీకుఈ పూరిలో, మొదటిదైన అస్తిలేనప్పుడు బోర్డు మెంబరులు యెటులఅగుదు అనిప్రశ్నించినందున అప్పుడు రాయపుడిరంగయ్యగారు తమసభ్యత్వముకు రాజీనామాపంపిరి, అట్టిరాజీనామాను మంజూరుచేయలేదు. తిరిగి రాజీనామాను యింటికి పంపియుండిరి విషయమెట్టిదేమనగా ఈవూరిలో చేరుబడ్డారి టోలుగేటును తీసుకొనుటూయున్నారు, అట్టితరి ఈగ్రామములోయుండి కిరాయకుతోలుకొనువారికి, నవారికి లోకల్ఫండు నుంచి పర్మిటాలిస్తూయుండిరి. అట్టి పర్మిటా [illegible] గేటుచీట్లు మాఫీగాజరుగుచు వెనుకఅరు సంవత్సరములైనది కానిపీడు అటరుగాజరుగక బండ్లను గేటుచీట్లువేస్తామనియు, డబ్బులుఇవ్వమనియు గుత్తేదారుగారు నిర్బంధపెట్టుతూయున్నారు,

---

ఆర్యసమాజకార్యక్రమము

హైదరాబాదు [దక్కను] ౫౧౩
మహాత్మా నారాయణస్వామిగారు హైదరాబాదునగరంవిచ్చేసి ఒకఉపన్యాస మిచ్చినారు. ౨ ఏండ్లక్రిందట ఆర్య సత్యాగ్రహమునకిగాను ౧౦ లక్షలరూపాయిల చందా వసూలైయుండెను. అందుఎనిమిదిలక్షలు వ్యయమయ్యెను. చేతిపై రెలక్షలు మిగిలియుండెను. దానిక్రిందివిన మూగా వ్యయముచేయుటకై నిర్ణయించినారు. ౫౦ వేలరూపాయిలు శేషస్మారక పాఠశాలకిచ్చినారు. షోలాపూరులో ఆర్యఉపదేశకుల శిక్షణయతుకేర్పాటుచేసినారు. ఇంతవరకు ౨౦మంది శిక్షణముపొంది హైద్రాబాదురాష్ట్రములో ౨ రూపాయిల జీతముపై పని ప్రారంభించినారు. విరివిగా ఆర్యసమాజభవనాలు కట్టుచున్నారు. ౫౦౦౦ కు ఒక్కొక్కభవనంపై ఖర్చు చేయుదురు. (రద్దు)

—

మధ్యరాష్ట్రపు పూర్వకాంగ్రెసు మంత్రులందరును నవంబరు ౨౧వ తేదీ తమ తమ స్థలాలలో సత్యాగ్రహము చేస్తారనియు, ఈసంగతిని ముందుగాతమతమ జిల్లాల మేజిస్ట్రేటులకు తెలుపుతారనియు తెలియుచున్నది.

—

చైనావిజయము

ఇండోచైనా సరిహద్దు [illegible] యావదూ [illegible] చైనా [illegible] పాను సేనలను ఓడించినారు. [illegible] ను ఉత్తరంలో సింగ్లచియాను చైనీయు [illegible] మించుకొనిరి కొంగ్సీరాష్ట్రములో చైనా [illegible] కద్ద అనుకూలమైన కనుమకై ఇరువురును పోరాడుచున్నారు. తక్కిన కొంగ్సీరాష్ట్రమంతయు చైనాసేనలచే ఆక్రమించబడినది

ఈజిప్టులో క్రొత్త మంత్రివర్గము

ఈజిప్టులో [illegible] నియుక్తులైనారు [illegible] మంత్రివర్గములో నలుగురుమాత్రమే క్రొత్తవారు. ఈ మంత్రివర్గవిధానము పూర్వమంత్రివర్గవిధానమే అయి యుండును గాని మారదు.

—

కంపోజిటర్లు కావలెను

తెనుగు ఇంగ్లీషు కంపోజు బాగా తెలిసినవారు ఇద్దరు మాకు కావలెను. వెంటనే మాకు వ్రాయండి
గోలకొండ పత్రికా ఆఫీసు

విజ్ఞానం.

రామయ్య: నమస్కారాలుస్వామీ.
వెంకటరావు: నమస్కారాలుఅయ్యగారు.
బ్రహ్మయ్యశాస్త్రి: సామ్రాజ్యమస్తు. ఏమివిశేషాలుమహారాజా? యుద్ధం ఎంతవరకువచ్చింది?
రామయ్య: అవునుపంతులు, ఎవరిదిపైచెయ్యి?
వెంకటరావు: ఇంకాఏంచెప్పేటట్టులేదు.
రామయ్య: నిదం వార్తాపత్రికలు చదువుతారుకాని మాకేమిచెప్పరు. మేంచదువుకుందామంటె తెలియదు. అదిగాక మొదటినుంచి పత్రికలు చదువకపోతిమి ఇప్పుడు చదువుతే తెలిసేటందుకు.
వెంకటరావు: ఇవాళ్లరేపు......
బ్రహ్మయ్యశాస్త్రి: అసలు యుద్ధమెందుకుమొదలయింది. "యుద్ధవాదము లో పంతమేమి?"
రంగారావు: "లీగుకు అగ్నిపరీక్ష" అయినట్లుందే! ఈ "సమిష్టిక్షేమవిధాన" మేమిటి? .. ముఖ్యంగా "సాంత్వనీతి" ఇంకతెచ్చింది.
బ్రహ్మయ్యశాస్త్రి: ఎంతయినా అభయకు మహారాజా యతోధర్మస్తతో జయమన్నట్టు బ్రిటిషువారికి జయంతప్పదు.....
రామయ్య. మీరచెప్పేదొక్కటితెలియదు. ఎవ్వరు చెప్పరు.
వెంకటరావు: తెలుగులోవారెవంటు ఒకపని లేదు. అందరికి అర్థమయ్యేటట్టు సులభంగా వ్రాసిన పుస్తకం.
రంగారావు: Boring గా ఉంటుందేమో?
వెంకటరావు: లేదులేదు. చాలా [illegible] ఉంటుంది.... ... [illegible] టికెట్లు "ఆంధ్రకేసరిగ్రంథమాలి [illegible] హైద్రాబాదు"కు పంపిస్తే పుస్తకం [illegible] మనీ ఆర్డర్ బంద్ అయి [illegible] స్తుంది. [illegible] ఏజన్సీ [illegible] పుస్తకంబక్కింటికి మూడు నాల్గు పైసలుయిస్తారు [illegible] లాభంఉంటుంది, ఆ పుస్తకం రెండోభాగం [illegible] యింది [illegible] నా అన్ని సంగతులు [illegible]
బ్రహ్మయ్యశాస్త్రి: "వ్యూహాలు" [illegible] 'పోలెండుయుద్ధం' [illegible]
రంగారావు: [illegible] యుద్ధం [illegible]
బ్రహ్మయ్యశాస్త్రి: అయితే నేనూ ఒక పుస్తకం కొంటా.
[illegible] అప్పుడే [illegible] అమ్ముడుపోతయి-
రామయ్య: పుస్తకంపేరేమో అంటిరయ్యా?
వెంకటరావు: "రెండోప్రపంచ యుద్ధమా"?

—

జాగీర్లలో అక్రమపట్టీలు

చాలాజాగీర్లలో పట్టీపన్నులు వసూలుచేయబడుచున్నవి. వెలముచేయగూడనివి వెలముచేయుచుందురు. జాగీర్దారుల సంఘమువారున్నూ ఇట్టి పనులుచేయగూడదని నిర్ణయించినారు. జాగీర్దారులును జాగీరుప్రజలును తెలుసుకొనుటకు అన్యాయమైనపట్టీలేవో అన్యాయముగపన్నులేవో యీ క్రిందనుదహరింపబడుచున్నవని జాగీర్ల పహరాసంఘ కార్యదర్శి గారు మాసిక-దిపట్టికను ప్రచురణార్థముంపుచున్నారు.

నిషిద్ధమైన పట్టీలు

ఈక్రిందివి వసూలుచేయగూడదని శాసింపబడినవి. జీవతులవద్దబలియిచ్చు జంతువులపైమహసూలు, పట్టిచేపలు, వండినమాంసము, చాపలు, తమలపాకులు, చెప్పుచర్మాలు, చిపురుకట్టలు, గారెలుబూరెలు, సెనగప్రుట్నాలు, కొమ్ములు, గంపలు, జల్లెడలు, చేటలు, మేకలు, చర్మాలు కుండలు, జొన్నలు, గోధుమలు, సెనగలు, మిరప, బెల్లం, నెయ్యి చీరలు అంగిలు. ఎనుపు, గొంగళ్లు వీటిపైబజారీ ఎద్దులు, ఇప్పనూనె, బజార్లలో చిల్లరఅమ్మకాలు, చెప్పులజతలు,-వీటిపై ఏవిధపన్నులు పట్టీలు తీసుకోగూడదని ౧౩౪౯ ఫస్లీ [illegible] హిజ్రీనాటి జరీదాలో శాసించినారు.

స్థలధర్మినమూళ్ళు చేయగూడదు (గష్తి ౫౭ సౌ౹౹ ౧౩౪౨ హి.)

మొహరాదాపన్నుకూడదు (గష్తి ౫౦ సౌ౹౹ ౧౩౪౯ హి)

కల్లరాయిపై పన్నులేదు (గష్తి ౧౬ సౌ౹౹ ౧౩౪౭ హి.)

ఒందోబస్తుకొరకు జాగీర్లలో లోకల్ఫండుపసూలుచేయరాదు (లోకల్ఫండు నూత్రం ౩ సౌ౹౹ ౧౩౫౧ ఫ.)

భార్యదారీపట్టా పాలిమ్ముజంతువులపైనలేదు లోకల్ఫండు నియమాలు ౫౩ సౌ౹౹ ౧౩౫౦ ఫ. మహాసుల్దారీపట్టీలేదు లోకల్ఫండు ౧౧ బాబతు ౧౩౫౭ ఫ.

చారపలుకులపై పన్నులేదు.

లోకల్ఫండు ఇమ్మచోట టోల్ట్యాక్సులేదు, గష్తి 3 సౌ౹౹ ౧౩౦౫ ఫ.

గాజులపట్టీలేదు (౧౭ గష్తి ౧౩౦౧ ఫ.

మూసెద్దట్టీలపైన పట్టీలులేవు గష్తి 3౦ సౌ౹౹ ౧౩౦౭ ఫ.

పెన్ ఐంచురాయిలేదు „ ౧౫ ౧౩౮౦ ఫ.

జంతువుల బాజారీలో అమ్ముపట్టీలేదు లోకల్ఫండు బాబతు ౭౫ ౧౩౪౫ ఫ.

అజ్లువారిసిన కూలీమాల్లో బలవంతమునే ను (మాల్ మురాసలా ౬ బాబత్ ౧౩౪౫ ఫ.

కుమారుగల్లాలేదు ౬౧ మురాసిలా ౧౩౦౯ ఫ.

రాస్తాపట్టీలేదు చూడు జరీదా ౯ సఫర్ ౧౩౪౯ హి.

పెండ్లిపట్టీలేదు ,,

మహాసుల్దారీ పట్టీలేదు ,,

హావాల్దారుపట్టీలేదు ,

సారెర్పా లేదు చూడు జరీదా ౧౬ తీరు ౧౩౪౬ ఫ.

కొద్దారు పట్టీలేదు ,,

పూలహారముపట్టీలేదు ,,

దసరా పట్టీలేదు ,,

జండా ,, ,,

బాజారు ,, ,,

నల్బోలా,, ,

ఆయా ,, ,,

తమలపాకులు ,,

దర్వారీ ,, మాదుజరీదా ౧ తీరు ౧౩౪౬ ఫ

టోల్పన్ను వసూలుచేయుటకు జాగీర్దారుల కనుమతి-లేదు మాడు జరీదా ౧౫ ఖుర్దాదు ౧౩౪౯ ఫ అంగుళాల తెలుసుకొనుడు గష్తి ౯౬ సౌ౹౹ ౧౩౦౫ ఫ.

పర్యాయి (కోరుడు) పన్నుకూడదు వేలము లేదు గష్తి ౫ సౌ౹౹ ౧౩౦౦ ఫ.

గుడిసెపండ్ల వేలంకూడదు గష్తి ౧౧ సౌ౹౹ ౧౩౦౦ ఫ.

గాజురాయి వేలంకూడదు గష్తి ౧ సౌ౹౹ ౧౩౦౫ ఫ.

చిళ్యారు వేలంకూడదు గష్తి ౪౪ సౌ౹౹ ౧౩౦౪ ఫ.

ఈజిప్టు తాటస్థ్యము

ఫరూకురాజుగారిప్రకటన

ఈజిప్టురాజా ఫరూకుగారు నవంబరు ౧౪ వ తేదిన ఈజిప్టుపార్లమెంటును ప్రారంభించుచు, ఈజిప్టు ఈయుద్ధవిషయంలో అవలంభించిన వైఖరి వివేకపూరితమైనదనియు, తనస్వతంత్రరక్షణకొరకును ఇతరులయెడ తనవిధిని నెరవేర్చుటకొరకును తగినట్లు నిర్ణీతమైనదనియు చెప్పిరి. ఈజిప్టు బ్రిటనుతో మైత్రిగానుండుటకై మనస్ఫూర్తిగా ఒడంబడికచేసుకొన్నది. అదేవిధముగా యుద్ధంఆడుటు పెట్టనిచోట ఇతరముఖ్యరాజ్యాలతో మైత్రిగలిగియుండుటకై యత్నించినది. ఈజిప్టు అంతర్జాతీయ స్థితిగతులెట్లుమారినా, తనస్వాతంత్ర్యము చెడకుండునట్లు చూచుకొనుటకై జాగ్రత్తగానుండునని ఫరూకుగారుచెప్పిరి. ఈవిధానము నేపోయినసారి సమావేశములో ఈజిప్టుపార్లమెంటునకు నిర్వచించియుండిరని యు, అందుచేతప్రభుత్వముకూడ అదేవిధానమునను సరించుచున్నదనియు ఫరూకుగారుచెప్పిరి బ్రిటను ఈజిప్టుప్రస్తుత పంటనంతయుకొనుటకుఒప్పుకొని సహాయపడుచున్నందుకు ఫరూకుగారు కృతజ్ఞతచెప్పిరి.

ప్రధానమంత్రి సిద్ధీపాషాగారు రాజాగారి ఉపన్యాసమును వ్రాసినదానిని పార్లమెంటులో చదివి వినిపించుచుండగా వాతావరణము గంభీరముగానుండెను. వారితమ్ముడు వెంటనే అక్కడినుండితీసికొనిపోయినతర్వాత, సెనేటుఅధ్యక్షుడు మిగతభాగమునుచదివెను.

తాటిఆకుల వేలం కూడదు గష్తి ౭౭ సౌ౹౹ ౧౩౦౪ ఫ

పట్వారోనికపైల వేలంకూడదు గష్తి ౫౪ సౌ౹౹ ౧౩౦౧ ఫ.

దూసవడ్ల వేలంలేదు గష్తి౫౪ సౌ౹౹ ౧౩౦౨ఫ.

గేనులు, ముంజలు వేలంలేదు- మురాసిలా మాల్ ౧౭౫ ౧౩౪ పర్వర్ది ౧౩౦౯ ఫ.

పొరుప్పు గందకం వేలంలేదు- మురాసిలా ౫౦౦ తా౹౹ ౧౩౫ పి.హెూలోల్ ౧౩౦౫ ఫ.

పౌజివేలంకూడదు గష్తి౭౦ సౌ౹౹ ౧౩౭౮ఫ.

పెలోగోనుమలపేలంలేదు గష్తి౭సౌ౹౹ ౧౩౦౪ఫ.

తేనుపండ్లవేలంకూడదు గష్తి౫ సౌ౹౹ ౧౩౪౭.

కొలవుఆగోల్లలోని చేపలు వేలంలేదుగష్తి౭౭ సౌ౹౹ ౧౩౪౯ ఫ.

టప్పరువేలంలేదు గష్తి౦౯౯ సౌ౹౹ ౧౩౪౯ఫ.

గోందు వేలం కూడదు మురాసిలా మాల్ ౩౩ తా. ౧౯౯౫ స్వెందారు ౧౩౪౫ ఫ.

పాలకోడి చెట్లవేలం లేదు మురాసిలా ౩౬౪ తా. ౨౦ అబాన్ ౧౩౪౬ ఫ.

గాజురాయి వేలంలేదు మాదుజరీదా ౧౭ రజబ్ ౧౩౪౯ హి,

చీతల్	,,	,,
నేరేడు	,,	,,
బేడిపలుకులు	,,	,,
బెలగ	,,	,,
చింతచెట్లు	,,	,,
మామిడి	,,	,,
తంగెడుచెక్క	,,	,,
కవాడ్కియ	,,	,,
కుంకుడుకాయలు	,,	,,
నల్లమద్దిచెక్క	,,	,,
శికేకాయలు	,,	,,
మారేడుపండు	,,	,,
చారపప్పు	,,	,,
తేనె	,,	,,
లక్క	,,	,,
గోందు	,	,,
మైనం	,,	,,

శ్రీ బోధానందులవారికి భిక్ష

సనాతనులు సంస్కర్తలగుట

సికింద్రాబాదు. ౧౬ ౧౧-౪౦

గోదావరీతీరం కోటిపల్లినివాసులును, తంబళి అనుకులమునకుజెందిన వారునగు శ్రీబోధానంద స్వాములు, ప్రస్తుతము సికింద్రాబాదుకు వేంచేసియున్నారు. తగినట్టుజడలు,పులితోలు, భేషుగా ధరించియున్నారు. ఉపన్యాసములుకూడ పామరరంజకముగ చెప్పెదరు. సనాతనధర్మసభవారుకూడా ఉపన్యాసములు ఏర్పాటుచేయించినారు, ముఖ్యముగా శ్రీకంగపల్లి నీలకంఠముగారు, బూర్గులవారు, మరిపల్లివారు, ఇంకామరికొందరు శ్రీస్వాములవారికి భిక్షలు పాదపూజలుచేసి తీర్థప్రసాదాలు గైకొన్నారనియు శ్రీవారు అందరితో సపంక్తిచేయుచున్నారనియును తెలియుచున్నది. ఇదియేనిజమగుచో, తమ్ముగూర్చి కోమట్లూ కలిసి భోంచేసినట్లేకాకుండా సనాతనులు సంస్కర్తలైనందుకు చాలాసంతోషము కలుగకపోదు. శ్రీబోధానందులవారిబంధువులు మండపేట, తెనాలిప్రాంతములలోనున్నారు. వీరునిరోగులుగాని వైదికులుగానికారు. వీరు అచ్చముగా తంబలివారని నాకుగట్టిగా తెలుసును. వీరు శివార్చకులమనియును, శివద్విజులమనియును, చెప్పుకొనెదరు. అదిశైవప్రతికమకూడ బోధానందులు నడిపినారు. ఈతంబలివారు అర్చకులుగా నిజాం దేశమున చాలాచోట్లవున్నారు. వీరు తమ్మట (తప్పెట లేక డోల్లు) వాయింతురు కావున తంబళి లేక తమ్మళ్ళనిపేరు కలిగియుండవచ్చును.వీరికి ఆరాధ్యులు గురువులైయున్నారు. సనాతనాభిప్రాయాలుకొట్టిన పట్టీమార్గము చాలా గంభీరమైనదనుటకు సందేహములేదు- దీనివలన జాతులన్ని దేశముకొఱకుకు మంచి అవకాశముదొరకినది.

ఇ. సదాశివగుప్త

ఉర్దుపుస్తకములు

కవిరా బాబామూలీ దాసుగారిచే రచియించిన ఉర్దుపుస్తకములు అమ్ముబడోనును.

హిదాయతునామా-భాగాలిండు వె.౦-౧-౦

హిదాయతునామా __ బీవీ ౦-౧-౦

హిదాయతునామా బచ్చేగాన్ ౦-౧-౦

హిదాయతునామా గిజా ౦-౧-౦

హిదాయతునామా సెహతు ౦-౧-౦

పోస్టుకలు వెంకమెలులుమాత్రముండును.

కలయువారు:—

చందా నారాయణశెట్టి,

కార్ఖానా హైదరాబాదు దక్కన్ కు వ్రాయవలయును.

గోలకొండ గ్రంథాలయము

శ్రీరేణుకాచార్యచరిత్ర

ఈ గ్రంథము ఆంధ్రీకర్త బంగారు తమ్మయ్యగారు. ౭౨ పుటల చిన్న పుస్తకము. వెలఒకఅణా. దొరకుచోటు. శివధర్మ గ్రంథమాల, ౪౫౬౭, సజ్జనలాల్ వీథి. సికిందరాబాదు [దక్కన్]

శ్రీ రేణుకాచార్యుడు వీరశైవమతస్థాపక పంచాచార్యులలో నగ్రగణ్యుడు. వారిచరిత్ర మొదట సిద్ధనాథ శివాచార్యకవీంద్రునిచే సంస్కృతభాషలో రచితమైనది. దానినుండి, అమలాపుర నివాసులగు బంగారుతమ్మయ్యగారు సంక్షేపముగ నీచిన్న గ్రంథమును ఆంధ్రములో రచించినారు.

రేణుకాచార్యుడు కుల్యపాకలో జనించెను. ఈకుల్యపాక నిజామాంధ్రదేశములోని కొలనుపాక అయియుండును. కనుక వీరశైవాభిమానులకేగాక కేవల నిజామాంధ్ర చారిత్రికాభిమానులకుగూడ రేణుకచరిత్ర పరిశీలన ముఖ్యము.

పైనచెప్పబడిన చిన్నగ్రంథములో కుల్యపాక సోమేశ్వరాలయమందలి లింగమునుండి రేణుకాచార్యుడుద్భవించుటయు, తర్వాత భారతదేశమందలి అనేకప్రదేశములకేగి వీరశైవమతప్రచారము చేయుటయు వర్ణింపబడినది. ఈచరిత్ర విషయములలో కొన్ని గొప్పఆశ్చర్య శక్తులను తెలుపుచున్నవి. అందువలన ఈచరిత్ర చదువుటకు కుతూహలమును పుట్టించుచున్నది. మంగళవాడపురాధీశ్వరుండగు వీరబిజ్జలుని మదనమును హరించుటకై ఆనిఅస్థానమంటపమందలి స్వర్ణస్థాణమును రేణుకుడు తనచేతితో స్పృశింప బిజ్జలుని మందిరమంతయు భీకరవహ్నిజ్వాలలు వ్యాపించుట, గోరక్షనాథునియాజ్ఞపై ఆకొనినరేణుకుని చేతిపై కరవాలమునిసరగా ఆకరవాలము రేణుకునిసోకినంతనే వేనవేలకరవాలములు గోరక్షుని వక్షమందుజొచ్చుట. ఇట్టిచిత్రముల వస్తారీ ఫులాకన్యాయము రెండునిదర్శనములు. కనుక ఈయిరువురిదుష్టులను రేణుకాచార్యనిచే సన్మార్గమున పెట్టబడినట్లు చెప్పబడినది.

మొత్తముమీద ఈగ్రంథమరిలయుచూడగా రేణుకాచార్యుడు దుర్జనులవిషయములో ముఖ్యముగా తనఅద్భుతశక్తులనుచూపి, వారిలనుసజ్జను లనుచేసినటనివాస్యైతమతమునకు ఆకర్షించినట్లు తోచును.

గ్రంథము వ్యాకరణ సంస్కారము గల్గిన ఆంధ్రములో వ్రాయబడి చదువ రమ్యముగా నున్నది.

మఠములు మందిరములు

గ్రంథకర్త- పండిత చిదిరెమఠము వీరభద్రశర్మగారు

౨౩పుటలు వెల రెండు అణాలు.

దొరకుచోటు-శివధర్మగ్రంథమాల,౪౫౬౭ సజ్జనలాల్ వీథి, శికిందరాబాదు దక్కన్.

ఇదిశికిందరాబాదునుండి వెలువడుచున్న "విభూతి" పత్రికనుండిపునర్ముద్రితము. దీనిముఖ్యోద్దేశ్యము యిపుడు మదరాసుప్రాంతపు హిందూ ధర్మాదాయములబోర్డుల వంటిసంస్థబొంబాయి నిజాం రాష్ట్రములలోకూడ ఉద్భవించి వీరశైవమఠములకెడు అస్తులనవ్యక్తుల హక్కుభుక్తముల నుండితొలగించుదురను వదంతులు కలుగుటవలన అట్టిగతి వీరశైవమఠములకు సంప్రాప్తించకుండచేయుటకై వీరశైవమతస్థులవందరిని ఉద్బోధించుటయైయున్నది. ఈవిధమైనధర్మాదాయపుబోర్డులఅధికారమునుండి మఠములను తప్పింపచేయుటకు వీరశైవులేగాక, సర్వమతముల మఠాధిపతులందరును ఒకమహాసభనుగావించిబోర్డులయొక్క వ్యవహారములతో సంబంధము లేకుండ కట్టుదిట్టములను చేయవలసి యున్నది లేక అవసరముచో సత్యాగ్రహముసైనాఆరంభింపవలసియుండును." అనిగ్రంథకర్తగారి ప్రబోధము.

కంథములో గృహస్థులుతమధర్మము ప్రకారమునడచుకొన కుండఉన్నను వారలఆస్తులపైధర్మాదాయపు బోర్డులఅధికారము పెట్టక, మఠాలమాత్రమే యిట్టికఠిన శాసనములను చేయుట అన్యాయమనియు, మఠస్థులఆస్తులెంత ధార్మికములనుకొన్నారో, గృహస్థులఆస్తులనుఅంతధార్మికములేననియు గ్రంథకర్తగారువాదించినారు. ముఖ్యముగావీరశైవ మఠస్థుల ఆస్తులు, వాటినిసంపాదించినవారిపుత్రపరంపరకుగాని లేక నియుక్తశిష్యపరంపరకుగాని భోగ్యములేగాని అన్యులకుగావనిగ్రంథకర్తగారు వాదించినారు గ్రంథములోనిదము కొంతక్లిష్టభోగ్యముగా నున్నది.

డా. క. రామలింగారెడ్డి షష్టిపూర్తి

నిజాముప్రభుత్వమువారు ౨౦౦ రూ విరాళమిచ్చుట

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వైసుఛాన్సలరుగారైన డా కట్టమంచి రామలింగారెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవమునకు మ-ఘ-వ- నిజాంప్రభుత్వమువారు ౨౦౦ రూ విరాళమునిచ్చిరి. దానికి ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారుగారు నిజాముప్రభుత్వమునకు తమకృతజ్ఞతను తెల్పిరి.

నిజాముప్రభుత్వకార్యనిర్వాహక సంఘాన్యతులవారు నవంబరు, ౧౧-౧౨ తేదీలలో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారుగారికియాక్రిందిలేఖవ్రాసిరి.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తునకు మ-ఘ-వ- నిజాముప్రభువుగారి రాష్ట్రమునకునుగలఅన్యోన్యసంబంధమునుబట్టి యిదివరకు మీవిశ్వకళాపరిషత్తుకు విరాళమిచ్చిన లక్ష రూపాయలకుతోడు, ఇప్పుడుమీవిజ్ఞప్తినిచూచి, మ-ఘ-వ- నిజాంప్రభుత్వమువారు, డా. కట్టమంచిరామలింగారెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవమునకు విరాళముగ ౨౦౦ రూ. చెక్కునుపంపించుటకు చాలసంతోషించుచున్నారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకు డా. కట్టమంచి రామలింగారెడ్డిగారికంటె గొప్పవ్యక్తి వైస్‌చాన్సలరుగాఉండుట చాలఅదృష్టము.

వ్యష్టిసత్యాగ్రహవ్యాప్తి

గుజరాతు, కర్ణాటక, మహారాష్ట్రల త్యాగములు

నవంబరు ౧౭వ తేది ఉదయము ౯ గంటలకు విదర్భరాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షుడును, భారత శాసనసభలో కాంగ్రెసు సభ్యుడును అగు బ్రిజ్‌లాల్ బియానిగారు అకోలాలో యుద్ధప్రతికూలములైన కేకలు వేయుచు సత్యాగ్రహము చేసిరి. వారి వెనుక ౧౦౦౦ మంది వారి భవనమునుండి సాగిరి. పిరి పలు ప్రకటనల దండలు వేసిరి వారు అకోలా వీధులలో సాగుచు సుమారు ౧౦ గం. ౨౫ ని.లకు డిప్యూటీ పోలీసు కమిషనరు వచ్చి వారిని అరెస్టుచేసి, అకోలాజిల్లా జైయిలులో నుంచిరి. అరెస్టు సమయంలో ౫ వేలమంది అక్కడ ఉండిరి.

రేపటి నుండి, మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతము లలోని శాసనసభ్యులందరు సాగింపనున్నారు. వీరిలో మాజీ కేంద్రశాసనసభ్యులు పూర్వపు కాంగ్రెసు మంత్రులు శాసనోల్లంఘనములను ప్రారంభింతురు.

వల్లభ భాయి పటేలుగారి అరెస్టు

సర్దారు వల్లభభాయి పటేలుగారిని అహమ్మదాబాదు జిల్లా మేజిస్ట్రేటుగారిచ్చిన అరెస్టువారంటుపై అహమ్మదాబాదు పోలీసు ఇన్స్పెక్టరు అగు పాండ్యాగారు నవంబరు ౧౭వ తేది ఉదయము ౯ గంటలకు పటేలుగారియింటివద్దనే అరెస్టు చేసినారు. ఈ అరెస్టు భారతదేశ రక్షణ నిబంధనల లో ౧౨౯వ నియమముక్రింద చేయబడినది. ఈ నియమము యుద్ధము నకువ్యతిరేకముగా వర్తించువారి లేక వర్తించబోవువారిని నిర్బంధములోనుంచుటకు అధికారమొసగుచున్నది. అరెస్టు వారంటు తెచ్చినప్పుడు పటేలుగారితో కూడ మహాదేవ దేశాయిగారుండిరి.

పటేలుగారి అరెస్టుసంగతి తెలిసి కాంగ్రెసు వారలనేకులు పటేలుగారియింటికి వచ్చి సాగనంపిరి, అట్లు వచ్చిన వారిలో బొంబాయి అసెంబ్లీ స్పీకరు జి. వి. మవ్లంకర్. పూర్వపు బొంబాయి రాష్ట్రమంత్రివర్గములో ఆదాయశాఖ మంత్రియగు మురార్జీదేశాయిగారును ఉండిరి.

వెళ్లిపోవునప్పుడు సర్దారు పటేలుగారు అహమ్మదాబాదు పౌరులకు ప్రజలకును విజ్ఞప్తి చేసిరి. వారలు గాంధిమహాత్ముని ఆజ్ఞలననుసరించవలెననియు అస్పృశ్యతను తొలగించవలెననియు, మతసామరస్యమును చేకూర్చవలెననియు చెప్పిరి.

౧౧గంటల ౧౫నిమిషములకు సర్దారుపటేలు గారికి పూలదండలు అధికముగా వేసిన తర్వాత, వారిని ఒకకారులోనెక్కించి సెంట్రల్ జెయిలుకు కొనిపోబడిరి. వారిని విచారణలేకుండా ఉంచెదరు. ౧౭వ తేది అహమ్మదాబాదులోను, బొంబాయిలోను హర్తాలు జరుగును.

బొంబాయిలో బి. జి. ఖేరుగారు

బొంబాయికిపూర్వము ప్రధానమంత్రిగ నుండిన బి. జి. ఖేరుగారు కొందరు సత్యాగ్రహుల తో కలసి బొంబాయి నగరపరిసరపు జిల్లాలలో నవంబరు ౨౧వ తేదినుండి బహిరంగ సభలలో ఉపన్యసించగలరు.

బొంబాయి రాష్ట్రకాంగ్రెసు సంఘమువారు కొన్ని తాత్కాలికములైన ఏర్పాట్లను చేసినారు. కొంతకాలమునకు అధ్యక్షుడుగా బూలాభాయి దేశాయిగారి వాకనుపైవేచి యున్నారు.

ఢిల్లీలో

ఢిల్లీలో కాంగ్రెసు కార్యవర్గ సభ్యులగు ఆసఫలీగారు నవంబరు ౨౧వ తేది శాసనోల్లంఘనము ప్రారంభించనున్నారు. వీరు ఢిల్లీ రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు అధ్యక్షులు.

సంయుక్తరాష్ట్రము

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు నాయకులకు కార్యక్రమమును నిర్ణయించినారు. ఈ నెలలో ప్రకాశకులు సంయుక్తరాష్ట్రశాసనసభలోని కాంగ్రెసు సభ్యులును, అఖిలభారత కాంగ్రెసు పరిషత్సంఘ సంయుక్తరాష్ట్ర సభ్యులను సభలలో యుద్ధప్రతికూలోపన్యాసమును చేసిగాని, లేక యుద్ధప్రతికూలములైన కేకలుగాని సత్యాగ్రహము చేయుటకు తారీఖులు నిర్ణయించబడినవి. పూర్వము సంయుక్తరాష్ట్ర ప్రధానిగనుండిన పండిత గోవిందవల్లభపంతుగారు నవంబరు ౨౪వ తేదిని ముందుగా నైనిటాలుజిల్లా మేజిస్ట్రేటుకు తెలిపియే, ఒక సభలో ఉపన్యసింతురట. తర్వాత ప్రతిరోజు ౫ రేసిమంది శాసనసభా సభ్యులో లేక అఖిలభారత కాంగ్రెసు పరిషత్సభ్యులో సత్యాగ్రహము సాగింతురట. రెండు మూడు రోజులకొకసారి మంత్రులు సభలో ఉపన్యసింతురట, డిసెంబరు నెల ౧౫వ తేదినాటికి ఇట్లు సుమారు ౧౫౦ మంది అరెస్టుకాబడియుందురు.

మహారాష్ట్ర సత్యాగ్రహులు

మహారాష్ట్రకాంగ్రెసు వారిలో ౨౫ మందిని సత్యాగ్రహులుగా గాంధిమహాత్ముడు ఆమోదించినట్లు తెలియుచున్నది. వీరిలో కాంగ్రెసు కార్యసంఘసభ్యుడు శంకరరావు దేవ్, బొంబాయి రాష్ట్రపూర్వప్రధాని బి. జి. ఖేరుగారు. పూనానగర కాంగ్రెసు సంఘ అధ్యక్షుడగు ఆచార్య లిమాయె. బొంబాయిరాష్ట్రపు పూర్వస్థానిక స్వపరిపాలన మంత్రియైన ఎల్. ఎం. పటేలు. పూర్వపు పార్లమెంటరీ సెక్రటరీలైన మురవరుచేరియున్నారు. వీరిలలో చాలమంది నవంబరు ౨౧వ తేదితరువాత తొలివారములో సత్యాగ్రహముచేయుదురు. ఈపట్టీలో బొంబాయి శాసనసభ సభ్యులును, అఖిలభారత కాంగ్రెసుపరిషత్సభ్యులును ముసల్మానులు, హరిజనులు, స్త్రీలుకూడ చేరియున్నారు. స్త్రీలలో పూనానగరము నుండి బొంబాయి అసెంబ్లీ సభ్యురాలైన లక్ష్మీబాయి, సత్యాగ్రహమునకు సంబంధించిన ప్రేమకంటక్ గలరు. ఈ రెండవ ఆమె నవంబరు ౨౨వ తేదిన తమ ఆశ్రమమువద్దనే సత్యాగ్రహము చేయును. స్త్రీలలో ప్రథమ సత్యాగ్రహము చేసినది ఈమెయే కావచ్చును. మహారాష్ట్రపు కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు ఎన్. వి. గాడ్గిల్ గారుకూడ సత్యాగ్రహులపట్టీలో చేరియున్నారు.

కాంగ్రెసుసంఘమునకు అకోలా బ్యాంకుపై విరాళము

అకోలా బ్యాంకరు రాం ప్రసాదు గారు అకోలాలో "భారతీయ స్వరాజ్యభవన" మను మందిరమును నిర్మింపుటకై విదర్భరాష్ట్ర కాంగ్రెసు సంఘమునకై దానిని అర్పించెను. కాని యాని ఇప్పుడు సత్యాగ్రహము చేసి అరెస్టయినారు. [illegible] గారికి సహాయముగా ౫౦౦౦ రూ. పంపించినారు.

'బాబు' అంటే నేరం

దక్షిణాఫ్రికాలో మురిసబ్‌డివిజన్ మేజిస్ట్రేటుకోర్టులో ఒక యూరోపియనులో పోలీసుకేసు సాక్ష్యం చెప్పుటకు వచ్చిన ఒకసాక్షి ప్రమాణముచేయుచు "బాబూ, నేను సత్యంతప్ప ఇంకొకటి చెప్పను" అన్నాడట. దానిపై మేజిస్ట్రేటు ఆగ్రహించి లాకప్పులోకి పంపి, కోర్టుధిక్కారపు నేరముక్రింద చార్జిచేసి రూ. ౨౦ ల జుర్మానా వేసినారు. దానిపై ఫిర్యాది లవకేసు నింకొక మేజిస్ట్రేటువద్దకు పంపవలసినదని హైకోర్టులో దరఖాస్తు పెట్టినాడు.

యుద్ధప్రతికూలప్రచారపు అభియోగము

౨వ పేజీ తరువాయి

నిందితులవకీలుగారు [౨]వ భాగపుతర్జుమాయు [౪]వ భాగపుతర్జుమాయుతప్పని చెప్పెను [౨]వ దితప్పనిస్వాభాషి చెప్పెను. 'సామ్రాజ్యవాదము' అనుదానిని ద్విభాషితర్జుమా చేయుజాలనైను అప్పుడు సాక్ష్యమిచ్చుచుండిన [illegible] జగడమనిఅర్థముచేసెను.

రాధాకిషన్ తనసాక్ష్యమును సాగించుచు తాము జగ్గచెర్వుకు వెళ్ళి బస్సుస్టాండుపైనను, కోటి బిచ్చయ్యయింటిముందరను అంటించినపోస్టరులను నిందితులనుండియే తెలిసికొని తమకళ్ళములో కేతీసికొన్నట్లు తెలిపెను అక్కడినుండి కసుమంచి గ్రామానికి వెళ్ళి అక్కడనాలుగు, ముసాఫిర్ బంగళాలో ఒకటిపోస్టరులను నిందితులవల్లనే తెలిసికొనిచూచితిమని సాక్షిచెప్పెను వీటిలో రెండుపోస్టరులపై సుత్తె కొడవలి చిహ్నము ఉండెను. మొకద్దంకొత్వాలి ఆదిరాజు లక్ష్మారావు ద్వారా మొదటటతమకీసంగతి తెలిసెననియు, ఆసంగతి ని తెలియజేయుపత్రము వెంబడి పటేలు రిపోర్టు ఖమ్మముకు సద్దికి పంపెననియు, తాను గుర్తించిన యిద్దరునేరస్థులను మదను గారి ఆజ్ఞననుసరించి ఖమ్మం పోలీసుముంతిజంగారికి అప్పగించితినని యు సాక్షిచెప్పెను.

అడ్డుసవాళ్ళకు జవాబులిచ్చుచు సాక్షి, తక్కినవనిందితులను ఎవరుఅరెస్టుచేసిరో తనకు తెలియదనెను. తానుగుర్తించినయిద్దరినీ మొహరు ౯వతేది ఖమ్మం ముంతిజంగారికి అప్పగించితినని ను. పోస్టరులబహిరంగస్థలాలయందే అంటించబడియున్నట్లును. నిందితులుమాపుటవల్లనే వాటిని తాముపంచునామా చేసినట్లును సాక్షిచెప్పెను. ఆరెస్టునుపూర్వమే మీకువిపోర్టువచ్చెనాఅను ప్రశ్నకుసాక్షి అపరికరమంతయు గోరికొనిపిమ్మట ఆరెస్టుచేయుచునదిఅని చెప్పెను, నిందితులను జగ్గచెర్వులో అరెస్టుచేసినాననెను. అక్కడపోస్టరులను అంటించినపుడు చూచినసాక్షి వ జ్ఞాలను తీసికొన్నతర్వాత అరెస్టుచేసితిననెను, నోటీసుతో చెప్పగనే శాసనక్రమప్రకారము వ్యవహారముప్రారంభించితిననియు వ్రాతపూర్వకమైన రిపోర్టునాగానే తెలియబరచేపత్రము వ్రాసిపంపుటకై ఆఫీసుకుపంపితిననియు, నోటీసుమాటయు వ్రాసియిచ్చి ననియు ఒకటిగానే ఉండుటవల్ల నోటిమాటలు వ్రాసికొనలేదనియు సాక్షిచెప్పెను పోలీసుపటేలు జగ్గచెర్వునుండి నిందితులబాపెలోవచ్చి

బ్రిటిషునౌకలవిజయములు

ఇటాలియనౌకలపై గొప్పదెబ్బలు

బ్రిటిషుయుద్ధనౌకలు మధ్యధరాసముద్రములో తమకంటెగొప్పబలముగల ఇటాలియయుద్ధనౌకలనెదిరించి ఒకయుద్ధనౌకను చాలాచెడగొట్టినవి, మరియొకయుద్ధనౌకకూడా అగ్నిచేపినవి, యింకొకదానిని ఒడ్డుపట్టింపజేసినవి. రెండుక్రూయిజరులను. రెండుసహాయపుపడవలను తల్లక్రిందుచేసినవి

ఇదేవిధంగా బ్రిటిషునౌకలు ఇటలీ, ఆల్బేనియాలమధ్య ఇటాలియమార్గములో ఇటాలీయులకు సామగ్రిగొనిపోవుచుండిన నాలుగుఓడలను, రెండుడిస్ట్రాయరులను ఎదిరించి, వెంటనే ఒక సామగ్రినౌకను నీటముంచినవి మరియొకదానిని చెడగొట్టినవి ఈకాకున తప్పించుకొనిపోయెను బ్రిటిషుఓడలకు దెబ్బలుతగులలేదు.

మధ్యధరాసముద్రంలో ఇటలీవారికి సామగ్రికొనిపోవుచుండిన ౩ ఓడలలోనొకటి బ్రిటిషునౌకచే ముంచబడెను.

నవంబరు ౧౧వతేదిన ఉత్తరసముద్రంలో బ్రిటిషునౌకలు పోవుచుండగా జర్మనువిమానాలు వాటిపైకివచ్చెను అప్పుడుబ్రిటిషునౌకలనుండి వాటిపైకి తుపాకులు పేల్చబడెను అయిదుజర్మనువిమానాలు క్రిందకూల్చబడెను.

అట్లాంటికుసముద్రములో కొన్నిబ్రిటిషునౌకలను ఒకజర్మనుయుద్ధనౌకవల్ల భయమురాగా బ్రిటిషునౌకలకు తోడుగానుండిన బ్రిటిషుయుద్ధనౌక జెర్విస్ బే అనునది, దానినెదిరించిపోరాడుటలో మంటలపాలైనీటమునిగినట్లు అనుమానించుచున్నారు.

హోటలులో నిందితులనుండి తీసికొనివచ్చెననియు, తనను పైఅధికారుల ఆజ్ఞలుండుటవల్ల ఆరెస్టుచేసితిననియు, పోలీసుపటేలు తనకుఉదయము ౯ గంటలకు తెల్పినతర్వాత తానుసాయంత్రము ౬ గంటలకు అరెస్టుచేసితిననియు, రెండవరోజు మొహరు ౨వ తేది సాయంత్రము ౫ గంటలకు మదనుగారివద్దనుండి ఆజ్ఞలభించునని యు సాక్షిచెప్పెను. న్యాయస్థానములో కిఎందుకుపంపలేదనుప్రశ్నకు అతను "పైఅధికారుల ఆజ్ఞప్రకారము చేసినానని చెప్పెను. ఎవరిఆజ్ఞానుసారము అరెస్టు చేసినా రను ప్రశ్నకొరకు నాలుగు నిమిషాలాలోచించి [illegible] అశాంతిప్రబలును కనుక, పోస్టరులంటించేవాండ్లనుకనుగొని పంపవలసినదని తమకు రహస్యాజ్ఞ ఉండెనని చెప్పెను, ఏవిధముగా అరెస్టుచేసినావు ప్రశ్నకాతను ఆలోచించి ఆజ్ఞలప్రకారమే అమలు చేసినాననెను. రహస్యాజ్ఞలు ఎన్నిరోజులపూర్వము వచ్చియుండెనను ప్రశ్నకుఅతను మరి చెప్పగలనైన తరువాత ప్రశ్నలకు జవాబిచ్చుచు సాక్షిరహస్యముగా పోస్టరులను అంటించుచున్న సంగతి డైరీకి నివేదిక పుస్తకములో (రోజునామచాలో) వ్రాయలేదనియు, [illegible] జాబితాననుసరించి అరెస్టుచేయవలెనని యు తాను హైదరాబాదు రక్షణనియమావళి చదివి యున్నానని యు చెప్పెను అనియమావళిలోని

౧౧వ నియమాన్ని వకీలుచదివి వినిపించి, 33వ నియమవిషయం ఇందులో లేనిదే అరెస్టుఎట్లుచేసితివని అడుగగా సాక్షి౧౧వ దఫా చదివిఅందులో 33వ నియమాలను గురించి లేదనియు, ౧౨వ దఫా ప్రకారము అరెస్టు చేసితిననియు చెప్పెను. మరియు సాక్షి తాను 33వ నియమముక్రింద ఆనిఅనుకొంటినను గల 33వ, 34వ నియమాలక్రింద నిందితులు తప్పుచేసినారనియు, 33వ నియమములో జమీన్ 'ఎ' క్రిందఅనియు చెప్పెను. పోస్టరులో బ్రిటిషుయిండియాను మట్టిలో కలుపవలెనని ఉన్నదనిచెప్పెను. పోస్టరుతీసిచదివి "బ్రిటిషు సామ్రాజ్యము" అని ఉన్నదనెను. బ్రిటిష్ యిండియానా బ్రిటానియా (బ్రిటను) అన్నా ఒకటేననెను

జగ్గచెర్వు మొకద్దం కొత్వాలి,

ఆదిరాజు లక్ష్మణరావు సాక్ష్యము

జగ్గచెర్వు మొకద్దంకొత్వాలి ఆదిరాజు లక్ష్మణరావు తాను గుమాస్తాపోలీసుపటేలుననియు, నిందితులలో గోదేశిపరబ్రహ్మము, పిల్లిచెన్నకిష్టయ్యలను గుర్తించుదుననియు చెప్పెను. ఖమ్మంవాడ్డియద్దరు బ్రిటనుకువిరుద్ధమైన పోస్టరులనుఅంటించి ఒక సైకిలుపైనపోయినట్లు మొకద్దంమాలి తనకు చెప్పగా తాను వెంటనే సైకిలుపైపోవు, మరియు [illegible] మాలిపటేలుకుచెప్పితోందరగా తల్లంపాడు పోయెను. అమీనుకచేరి ప్రక్కన హోటలుముందు చెన్నకిష్టయ్య సైకిలుపట్టుకొని నిలచియుండగా గోదేశిపరబ్రహ్మ హోటలులోనుండివచ్చెను. వారలనడిగినప్రశ్నలకు వారలు తాము ఖమ్మం నివాసులమనియు, జగ్గచెర్వునుండి వచ్చుచుంటిమనియుచెప్పిరి. ఇంతలో మాలిపటేలువచ్చి వారలనుగుర్తుపట్టగా, వారలను అమీనుకచ్చేరికి తీసికొనిపోతినని సాక్షిచెప్పెను అక్కడ మొహరీరుకు నోటితో సంగతిచెప్పి, అప్పుడే వ్రాతరిపోర్టును సాక్షిఇచ్చెను.

అడ్డుసవాళ్ళకు సాక్షిజవాబిచ్చుచు, తనకు తాబొద్దారు నూరు రూపాయలు బహుమతి నిచ్చిరనియు, ఎందుకిచ్చిరో తెలియదనియు, మాలిపటేలు బచ్చయ్యకు [illegible] రూపాయలిచ్చిరనియు, [illegible] బండివాండ్లకు బహుమానాలిచ్చిన సంగతి తనకు తెలియదనియు తాలూక్దారుగారు ఉపన్యాసించిగాని పోస్టరులవిషయం ఎవరు చెప్పలేదనియు [illegible]

జగ్గచెర్వు మాలిపటేలు, తరిగెవాని

బచ్చయ్యసాక్ష్యము

జగ్గచెర్వు మాలిపటేలు తరిగెపాటి బిచ్చయ్య సాక్ష్యములో గోదేశిపరబ్రహ్మయ్య, పిల్లి చెన్నకిష్టయ్య మొహరు ౧వతేది ఉదయం ౩ గంటలకు జగ్గచెర్వుకువచ్చినట్లును చెన్నకిష్టయ్య చేతులోకాయిదమ్ము, సంచిపట్టుకొని నిలచియుండగా పరబ్రహ్మయ్య బస్సుస్టాండుకద్ద పోస్టరును అంటించుచుండినట్లును, కోటయ్య ఇంటిముందర ఒకగోడపైకూడా పోస్టరుఅంటించబడియున్నట్లును, దుకాణములోనుండిన కోటయ్య తండ్రి బిచ్చయ్యను తానుపిలువగా అబచ్చయ్య ఆకాగితములనంటించిన యువకులిద్దరు ఉండుటవల్ల [illegible] అంగూరు [illegible] భయపడి పోలీసుపటేలుకు తెలియజేయుటకు తనకుచెప్పినట్లుగా చెప్పుకొనెను [illegible] తల్లంపాడు పోయిరని తెలిసి పోలీసుపటేలు సైకిలుపైఅక్కడికిపోయెను. మాలిపటేలు తాను [illegible] అక్కడికిపోయిరి. మాలిపటేలుతల్లంపాడుపేసరకే అక్కడపోలీసుపటేలు తామునోటీసులను అంటించియుండలేదని పోలీసుపటేలుతో వాదించుచుండిరి. మాలిపటేలు అప్పుడు అమీనుకచేరిచెప్పుటచే అయిదుగురునిందితులను [illegible] తీసికొనిపో [illegible]

వైవాహిక సౌఖ్యం సంపూర్ణంగా పొందుటకు

"డాక్టరు మహాంబ్స్ నైట్ పిల్స్" వాడండి



"డా॥ మహాంబ్స్ నైట్ పిల్స్" నరముల బలహీనత, నిద్రలేమి, జ్ఞాపకశక్తి బలము క్షీణించుట జీవశక్తి [illegible] మున్నగులక్షణములు గల స్త్రీ పురుషులకు అమోఘమైన బలమునిచ్చి [illegible] సుఖసంతోషములు [illegible] మంచిఉల్లాసము, ఉద్రేకము కల్గించి, వైవాహిక సౌఖ్యాన్ని సంపూర్ణముగా అనుభవింపజేయును అది సిరిపాయిమైన [illegible] ఒకపెట్టెలో [illegible] మాత్రలుండును. జీవశక్తిని సంపూర్ణముగా [illegible] ఒక్కొక్కసమయానికి "డా॥ మహాంబ్స్ నైట్ పిల్స్" ఒక మాత్రాదే వాడిన కొలినప్పటికి పెండ్లిఅయిన ప్రతివారు ఒకపెట్టె దగ్గిర ఉంచుకొనుట మంచిది. అదివాడిన కొద్దిసేపటికి ఉద్రేకము [illegible] ఆసక్తి [illegible] [illegible] సౌఖ్యాన్ని పొందుతారు! [illegible] ప్రపంచంలో "డా॥ మహాంబ్స్ నైట్ పిల్స్" [illegible] పెట్టె 1-8 [illegible] పోస్టేజి 9 అణాలు, సీక్రెట నటిగా [illegible]

అన్నిచోట్ల [illegible] దొరకును

ఏజంట్లు.—[illegible] రజాక్ [illegible] మ. ఫు వ. [illegible]

[illegible] (దక్కను)

A Product of MAHAMBS REMEDIES LTD., P. O. Box 954, Bombay

అడ్డుసవాళ్ళకు జవాబులిచ్చుచు సాక్షి తనకు [illegible] బహుమతి దొరకలేదనియు, [illegible] లక్ష్మణరావుపేరను ముద్రితమైనదనియు, అందులో గుర్తింగము, [illegible] ఉండెననియు, [illegible] బహుమానమిచ్చినారనియు చెప్పెను

నిందితుల వకీలు [illegible] సాక్షి కుబహుమతులిచ్చుటవల్ల దానిఫలితము [illegible] సాక్షుల పెపడుమకొట్టి [illegible] నోటుచేయవలెనని కోరిరి [illegible] నోటుచేయబడెను,

తర్వాత పోలీసుపక్షమున పంచునామాలో సాక్షి [illegible] లక్ష్మీనరసింహారావు (జగ్గచెర్వు) [illegible] పల్లంపాడు [illegible] రాయనా, కసుమంచి ముసాఫర్ [illegible] సి మహమ్మదు [illegible] నరసింగా, ఖమ్మం పోలీసుగ్రామ [illegible] ముఖలో నేచెరిక [illegible] పాము [illegible] ఖమ్మం, [illegible] గ్రహించనైనది.

[illegible] సాక్ష్యము [illegible] మా, తిరుమల [illegible] అర్జి [illegible] కువచ్చునట్లును లేదుగాని పత్రికలు చదువుచున్నట్లుచెప్పెను.

రాజస్థాన్ ప్రెస్సు జప్తి

హైదరాబాదు (దక్కన్) [illegible]

హైదరాబాదునగరములో [illegible] రాజస్థాన్ ప్రెస్సులో [illegible] అచ్చువేయుచుండిన [illegible] ప్రభుత్వమువారు ఆ ప్రెస్సు జప్తిలో ఉంచినారు.

[illegible] రావు యువరాజ గారు

హైదరాబాదు [దక్కన్], [illegible] శ్రీబిరారుయువరాజుగారు వరంగల్ కు ౫ దినాలు వాస్తవ్యంకై గాను వెళ్ళుచున్నారు. ఆ సందర్భంలో వరంగల్ రీటా మల ప్రారంభోత్సవం చేయుదురు. [illegible] దినాలు సర్కారీపనిపైనకుంభవనములో [షికారీ] చేయుదురు.

శ్రీ [illegible] అలీఖాన్ విద్యాలయము వారు ఏటనరం [illegible] డాక్టరు బిరుదము ఇమ్మని కోరుచున్నారు శ్రీవారు [illegible] ప్రార్థనచేయుదురు [illegible] శ్రీవారికి [illegible] సమర్పింపబడును.

[illegible] శ్రీవారికి [illegible] శ్రీవారు [illegible] విమానసంఘము [illegible] చేయుదురు.

సంవత్సరము చందా
ఉ హాలీ రూపాయలు
ఆరుమాసాలకు
3 రూపాయలు
బ్రిటిషిండియాలో
సాలిచందా
... రూపాయలు
పాతపత్రికలు
విడి ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions
Best Medium
for
Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume **15** **Hyderabad-Dn.** **Thursday 21 November 1940** *Number* **55**

సింధురాష్ట్రంలో శాంతిస్థాపన

మౌలానా ఆజాదుగారి పట్టుదల

మౌలానా అబుల్ కలాం ఆజాదు గారు కరాచి లో నవంబరు ౧౭వ తేదిన విడివిడిగాను, అందరి నొకచోచేర్చియు సింధురాష్ట్రమంత్రులతో సంభాషించిరి. అల్లాబక్షు గారితో సంభాషించిరి. అన్నిపక్షముల ప్రతినిధులతో కూడిన మంత్రివర్గమును ఏర్పాటుచేయుటకు అందరునుఒప్పుకొన్నట్లుకన పడుచున్నది. అట్టిమంత్రివర్గమునకు కాంగ్రెసు వారుబలపెుసగెదరట.

ఆజాదుగారు హిందూనాయకుడగు శ్యాందాస్ గిద్వానిగారిని అధ్యక్షతలో జరిగినసభయందు పన్యసించుచు సింధురాష్ట్రంలో శాంతిని స్థాపించుటకు తానుకృతనిశ్చయుడై యున్నాననియు తనకందరుతోడ్పాటు కలెననియు విజ్ఞప్తిచేసిరి. గిద్వానిగారు హిందువులుతోడ్పడగలరని అభయమిచ్చిరి.

ఆజాదుగారు రేపుశుక్రవారముదనుక కరాచి లోనుండి తనుపనిపూర్తిచేయగలరు తర్వాతవారు సుక్కూరులోతిరిగి బాధితులకష్టములనుచూడగలరు,

ముస్లింలీగువారు ఇపుడుమంత్రివర్గంలోనున్న తమపక్షపుముగ్గురు మంత్రులలోనొకరినివదలుకొనిశ్షానాన్ని అల్లాబక్షుగారికిప్పించగలరనియు ప్రతిపక్షపువారినుండి ఇంకొక్కరిని చేర్చుకొనవలెననచో మొత్తముమంత్రులసంఖ్యను ౫ చేసి, మరియొక ముసల్మానుని, ఇంకొకహిందూమంత్రిని చేర్చుకొనగలరనియు, ఏస్థలలోనైనా క్రొత్తగావచ్చేవారిని ప్రధానమంత్రిగ చేయరాదనియు—ఇది తమ వైఖరియనియు చెప్పుచున్నారు.

బ్రిటనుపై జర్మనీదాడులు

బ్రిటనుపై జర్మనువిమానాల దాడులనుగురించి నవంబరు౧౫వ తేదినుండి ౧౯వ తేదివరకు వచ్చిన వార్తలలో నవంబరు ౧౬ ౧౭వ తేదులలో దాడులు తీవ్రముగానుండి తరువాత ఒకరోజుకంటె దానితరువాతిరోజు తీవ్రత తగ్గుచుండుటగ గనించదగినవి.

౧౪వతేది రాత్రి లండనుకు ౧౦౦మైళ్ళదూరములోనుండిన కవెంట్రీపట్టణము మీద ౪౦ జర్మను విమానములు బాంబులువేసెను. వేయిమందికిపైగా మరణించుటయో, గాయపడుటయో జరిగినది. ౧౪వశతాబ్దములో నిర్మితమైయుండిన ఒక చారిత్రికప్రసిద్ధిగల చర్చి, మరియొక చర్చి పాడయ్యెను. అముద్రిత గ్రంథములుగల గ్రంథాలయమొకటికూడ ధ్వంసమయ్యెను. రాజధానిపు ఉద్యానవనములో బాంబులుపడెను గాని అసమయమున, అక్కడ రాజదంపతు లేకుండిరి

౧౫వతేదిఉదయం లండనుపైకి ౧౫౦జర్మను విమానాలు పోవయత్నించి, కొన్ని మాత్రమే పోగలిగెను. నాటిరాత్రి ౫౦౦విమానాలు వచ్చి బాంబులువేయుగా లండనులో ఏడుఆస్పత్రులు, అనాథలు, రెండువిశ్రాంతిస్థలాలు, రెండు సినీమాశాలలు. ఒకపాఠశాల, ఒకకొయ్య సామానుల దుకాణము, మూడుహోటల్సు దెబ్బలుతినెను. కాని బస్సులకు రైళ్ళకు, విద్యుత్కేంద్రములకు, సైనికస్థలములకు నష్టములేదు.

౧౬వ తేదిపగలు దాడులతీవ్రత తగ్గెను.౧౭వ తేదిరాత్రి అంతకంటెతగ్గెను. అందువల్ల బ్రిటనులలో ప్రాణముల,ఆస్తుల నష్టపరిమితులుకూడ తగ్గిపోయెను

ఈ దాడులలో కూల్చివేయబడిన ఉభయపక్షవిమానాలసంఖ్య క్రిందిది.

తేది	జర్మని	బ్రిటను
౧౫నవంబరు	౧౭	౫
౧౬నవంబరు	...	
౧౭ నవంబరు	౧౧	

జర్మనీపై బ్రిటిషు దాడులు

జర్మనీపైనను, జర్మని ఆక్రమించినదేశంపైనను బ్రిటిషువిమానాలు నవంబరు ౧౪,౧౫,౧౬, ౧౭,౧౮ తేదుల రాత్రులయందేగాక కొన్నిరోజులలో పగటివేళలలోకూడ దాడులుజరిపి జర్మనుసేనలకేంద్రములందు హోట్లను ఎన్నిగుడిహోట్లను ఆయుధసామగ్రి ... హోట్లను బాంబులువేసెను. ... బాంబులవేసెను. ఈదాడులవల్ల ... నుండి ౭ వేలమంది జర్మనుసైనికులు, ... ఖాళీచేసిపోయిరి. ... హోట్లలో ... లేచినవి. ౧౭వ తేదిరాత్రి జర్మనీలో రైలుబాటల...

నెహ్రూగారి కోర్టు

వాజ్మూలపు తర్జుమా అరెస్టు

కటకంజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయములను పోలీసులు ఇటీవల జవహర్లాల్ నెహ్రూగారుకోర్టువారికిచ్చిన వాజ్మూలముయొక్క ప్రతులు గాని తర్జుమాలుగాని దొరుకునేమోయను తలంపుతో సోదాచేసిన తర్వాత, ఆకాంగ్రెసు కమిటీకార్యదర్శియగు సురేంద్రనాథ ద్వివేది గారిని, సహాయకార్యదర్శియగు గోవింద చంద్రమహంతిగారిని అరస్టుచేసినారు

వెస్టు ఇండీస్ అమెరికాకు

కౌలుపై సైనికప్రధాన స్థలాలు

అమెరికా నౌకలకును, విమానాలకును సేనలకును వెస్టుయిండీస్ లో ఆశ్రమములను కౌలుపై ఇచ్చుటకు బ్రిటిషువారు సమ్మతించినారు వివరములనుగూర్చి ఉభయ పక్షాలవారును ముగ్గురు ఆలోచించుచున్నారు.

మద్రాసు

ప్రభుత్వకార్యదర్శి

శ్రీ కోట వెంకటరామమూర్తి పంతులు గారు మద్రాసు ప్రభుత్వప్రధానకార్యదర్శిగా నియోగింపబడినారు. మద్రాసు ... ఈపదవింపొందిన ... యమూర్తి మాత్రమే యిప్పటికు ... ఆంధ్రుడు కోటవెంకటరామమూర్తి పంతులుగారే

నదీమార్గములు బ్రిటిషుబాంబులకు గురియయ్యెను. జర్మనువిమానాల దాడులవల్ల బ్రిటిషువారికి కలిగిన నష్టముకంటె ... ఎక్కువనష్టము జర్మనీవారికి బ్రిటిషువిమానాలదాడులచే కలిగించబడినదని ... నవంబరు ౧౭ వ తేదిన ఉపన్యసించుచుచెప్పిరి.

వేరుసెనగ వ్యాపారానికి దురవస్థ

జర్మనిమున్నగుదేశాలు బ్రిటనుకు నిషిద్ధదేశాలగుట కారణము

జర్మనీయు హాలెండు, బెల్జియం,ఇంకను జర్మనీక్రిందనుండేదేశాలు. ఫ్రాన్సుతోసహా బ్రిటిషువారి క్రిందనుండే దేశాలతో వ్యాపారము చేయదగని దేశాలుగా బ్రిటిషువారిచే నిర్ణయించబడినందువల్ల భారతదేశపువేరుసెనగ వ్యాపారముచాల పడిపోయినది. ఈపంట ఎక్కువగా మదరాసు రాష్ట్రములోనిదే. ఈపంట నెగుమతి వంతుకంటె ఎక్కువగా యుద్ధానికి ముందు జర్మనీకిపోవుచుండెను అతర్వాతముఖ్యంగా ఈవేరుసెనగను తెప్పించే దేశముఫ్రాన్సు. యూరపులో వేరుసెనగ తెప్పించేయితరదేశాలతోసహా ఫ్రాన్సుకూడ జర్మనీక్రిందపడుటచే, ఆదేశాలకుపోయే మదరాసురాష్ట్రపువేరుసెనగ పంటయంతయు నిలిచిపోయినది. యిప్పుడుఒక్కబ్రిటనుమాత్రమే ఈపంటను తెప్పించుచున్నది. కొద్దికాలము వారలున్నుగకి ౧౦పౌనులిచ్చికొందుమనిచెప్పినారు. దీనివల్ల మదరాసువారికి కొద్దిఅనుకూలము కలిగినను నష్టమెంతయో తొలగనే యుండుననియు, బహుశా వెలక్షలటన్నులపంట ఎగుమతికాకుండ దేశంలో నిలిచి పోవుననియు మదరాసు ప్రభుత్వమువారు నవంబరు ౧౬వ తేదినాటి ఒకప్రకటనలో పైనచెప్పిన అంశాలనన్నిటిని చెప్పి, అందవా కట్టినారు

పెద్దపల్లి జాగీరు

రైతులకు ఏసౌకర్యాలున్నూ లేవు

హైదరాబాదు రాష్ట్రములో కరీంనగరంమండలమునచేరిన పెద్దపల్లితాలూకా రాజశివరాజధర్మవంత్ గారి జాగీరు ప్రస్తుత మిట్టజాగీరు వారసత్వము ప్రభుత్వమువారిచే శ్రీ రాజా ధర్మకరణ్ గారికే అంగీకరింపబడినది

శ్రీవారు తమసంస్థానప్రజలకు తగిన సౌకర్యము లేర్పాటుచేసి ప్రజలకష్టముల తొలగింపగలరని ఆశించుచున్నాము. వీరిసంస్థాన గ్రామములలో విద్యాభివృద్ధి చాలా వెనుకబడియున్నది గ్రామము చాలాపెద్దదిగా నుండినను పాఠశాలలేమియు లేవు టప్పాసౌకర్యము లేవు నిర్మాణశాఖవారిఆదరణ బొత్తిగాలేదు ఆప్రజలకు ఏసౌకర్యములులేవు గ్రంథాలయముసున్న ఈలోపమునకు కారణము;సంస్థానమువారినిరాదరణ ఈసంస్థానమువారు విద్యకొరకు తమరాబడిలో పోకఅణా వంతైన వినియోగపరచకుండుట మిక్కిలి శోచనీయము రైతులకు జేగుబావులేకాఫీలుకూడ పనగాదొరుకుటలేదు. అధికారులు స్థిరనివాసులుగానుండి తమనిరంకుశవిధానముచే ప్రజల నానావిధకష్టములపాలు చేయుచున్నారు. ఖాల్సాశాసనప్రకారము యిప్పటి జాగీరుపరిపాలనముజరుగకున్నను రైతులనుంచిమాత్రము మాల్గుజారి లోకల్ మొగలగుపన్నులు సరిగా రాబట్టుచున్నారు

పెద్దపల్లి తాలూకాలోని భూములపన్నులు ఖాల్సాకన్న రెట్టింపుగానున్నవి కొరణముగోచరము,

నిజాంఆంధ్ర మహాసభవారు కరీంనగరమండల పర్యటనసందర్భములో పెద్దపల్లితాలూకా కొన్నిగ్రామములకువెళ్ల ప్రజాస్థితిగతులు విచారించి ఉచితమగు చర్యతీసుకొనగలరని వారిని మిక్కిలికోరుచున్నాము

(... ఉత్తరప్రజలుగా వ్రాయుచున్నా ... వ్రాసినవాని ... ఎవ్వరికోతెలుపగా ... ఏమోచేసినామని ... నమ్మకము ...

గో. స.)

ఆంధ్రమహాసభాధ్యక్షుల వారిపర్యటన

౨౨-౧౧-౪౦ నుండి ౨౯-౧౧-౪౦ వరకు మహబూబునగరం జిల్లాలోని షాదునగరం, బాదెపల్లి మహబూబునగరం, కోయల్ కొండ, కొత్తకోట, గోపాలపేట, వనపర్తి, జటప్రోలు, కొల్లాపురం, నర్సాయిపల్లి, యాపర్ల, మక్తల్, అలంపూరు, గద్వాల, ఆత్మకూరు, ధన్వాడ దేవరకదర గ్రామములలో పర్యటనచేయుదురు.

గంగరాజు రఘునాథరావు గారి ఆకస్మిక అకాల మరణము

శ్రీయుత గంగరాజు రఘునాథరావు గారికి సుమారు ౨౦ దినముల క్రితము చేయిక చిన్న పుండు ఆయి దినదినము యెక్కువగుటజూచి వారు కొలనుపాకనుండి హైదరాబాదు పట్నము వచ్చిరి కొని పట్నములో యెన్ని వుపచారము లుజరిగినను ఆపుండు చాలపెరిగి అత్యంతప్రమాదదశకువచ్చెను. వీరికి మధుమేహమను జబ్బు కొంతకాలమునుండి వుండుటచే యీపుండు యింతభీభత్సంగ పరిణమించినది వీరిప్రమాదపరిస్థితివల్ల ౧౬ ఱాత్రి ౧౧-౩౦వ తేదిన బస్సుతీసుకొని ఆదేరాత్రి వారిస్వగ్రామమయిన కొలనుపాకకు ౧౦-౨-౩౦కగు తీసుకొనిపోయిరి. కాని వారు ౧౮ ఉదయము ౧౦-౫-౧౧ లకు మరణించిరి.

రఘునాథరావుగారు చాల ప్రజాసేవాసక్తులు వీరు విద్యార్థిదశనుండికూడ ప్రజాహితకార్యములతో దగ్గరసంబంధము కలిగియుండిరి వారు విద్యార్థిగానున్నప్పుడే కొలనుపాకయందు గ్రంథాలయముస్థాపించి గ్రామములో నూతనజీవము కల్పించిరి వీరు విద్యార్థిదశను వదులుకొనగానె గోలకొండపత్రిక సాహాయ్య సంపాదకులుగా కొన్నిసంవత్సరములు హైదరాబాదులో న్యూస్ సర్వీసు లేనికాలములో వీరు సి యస్. నాయుడుగారు కలసి ఒక న్యూసుసర్వీసును స్థాపించి ప్రజాపాదముపడసిరి వీరు దేశానికి చేసినసేవ ముఖ్యంగ కొలనుపాకకు చేసినసేవ, చిరస్మరణీయములు అక్కడియువకులలో చేసినసేవ, చిరస్మరణీయములు. అక్కడి యువకులలో నూతనోత్తేజము కల్పించినవారిలో వీరు ముఖ్యులు వీరి ఆకస్మిక అకాలమరణము కొలనుపాక ప్రజలను విస్మయ దుఃఖములయందు ముంచివేసినది. అక్కడహిందూముసల్మానీయులకునువీరికి వీరు ఎంతో గౌరవపాత్రులుగనుండిరి

లక్ష్మీనరసింహా రెడ్డి.

గ్రంథదానము- కృతజ్ఞత

రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారి కుమారులును అబ్కారీ సహాయకమినిసరునుఅయిన శ్రీవెంకటరంగారెడ్డిగారు రెడ్డిహాస్టలులోని రెడ్డిగ్రంథాలయానికిగాను "న్యూవండర్ వరల్డు" అను అంగ్లగ్రంథాలు. ౧౧ సంపుటాలని పూర్తిసెట్టును దానముచేసినారు.

ఈగ్రంథాలఅన్నియు పూర్తిగా ఆర్టు కాగితాలలో ముద్రితములు ప్రతిపుటలో బ్లాకుపటాలుప్రతివిషయము విజ్ఞానప్రదము, బహుళాదీనివిల ౧౫౦ కల్దారురూపాయాలుండును.రెడ్డిగారికి రెడ్డిహాస్టలు అధికారులు కృతజ్ఞులై యున్నారు.

అఖిలభారత తెనుగు మున్నూరువారి ద్వితీయ మహాసభ

(నాగపూరు)

ఇదివరకు మాపత్రికలో పైమహాసభ తేదులు నవంబరు ౨౫. ౨౬, ౨౭ అని ప్రకటించబడెను. ఇప్పుడుమాకు ౨౮. ౨౯, ౩౦ తేదులలో జరుగునని నిర్ధారణగ తెలియవచ్చినది.

అస్సాం కౌన్సిలు రద్దుకై తీర్మానము

అస్సాంరాష్ట్రంలో శాసనసభ రెండవశాఖయగుకౌన్సిలు రాష్ట్రాభివృద్ధికి అడ్డు పడుచున్నదిగనుక దానిని రద్దుచేయవలెననే తీర్మానమును అస్సాంఅసెంబ్లీవారు నవంబరు ౧౫వ తేదినాడు మంత్రివర్గంపక్షంలోని మఖ్బూల్ హుసేన్ చౌదరిగారు ప్రతిపాదించగా ఆమోదించినారు.

పంజాబు ప్రధాని కొడుకు యుద్ధంలో గాయపడిన ఖైదీ

లెఫ్టినెంట్ షౌకత్ హయాతుఖానుగారు ప్రధాని సికందరుహయాతుఖాన్ గారి కుమారుడు యుద్ధఖైదీగానున్నారు. యుద్ధంలో గాయపడినారు.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B.L.